ప్రజాశక్తి
సోమవారం 1 జులై 2024 5 అనంతపురం

మట్టికోసం తవ్వడంతో గుంతలు పడిన పొలం

నేడు పింఛన్ల పంపిణీ

◆ ఏర్పాట్లు చేసిన అధికారులు

◆ పంపిణీ చేయనున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

◆ రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంపు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సామాజిక భద్రతా పింఛను పంపిణీకి పూర్తి స్థాయి ఏర్పాట్లు జరిగాయి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే పింఛనును మూడువేల నుంచి నాలుగు వేలకు పెంచడమే కాకుండా అంతకు ముందు నెలల పింఛను పెంపుదలకు సంబంధించిన మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించింది. ఈ మేరకు జులై ఒకటవ తేదీన అంటే నేడు పంపిణీకి సర్వం సిద్ధం చేసింది. ఈ మేరకు అనంతపురం జిల్లాలో మొత్తం 2,89,508 మంది లబ్ధిదారులకు రూ.197.44 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున జరిపేందుకు తెలుగుదేశం శ్రేణులు కూడా సిద్ధమయ్యాయి.

ఇంటి వద్దకే పింఛను

పెంచిన పింఛనును ఇంటి వద్దకే వెళ్లి గత వైసిపి ప్రభుత్వ హయాంలో లాగా పింఛను పంపిణీ చేయాలని నిర్ణయించింది. తెలుగుదేశం ప్రభుత్వం వాలంటీర్ల ద్వారా కాకుండా సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే సచివాలయ ఉద్యోగులకు ఎవరెవరికి పంపిణీ చేపట్టాలన్నది నిర్ణయించారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు వినోద్‌కుమార్, అరుణ్‌బాబులు ఆయా జిల్లాలో అందరు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు జరిగి ఉండాలని కూడా సూచించారు. లబ్ధిదారుల మ్యాపింగ్ కూడా జరిగినట్టు తెలిపారు. ఒకటవ తేదీనే అందరికీ పంపిణీ జరిగేటట్టు చర్యలు తీసుకున్నట్టు కలెక్టర్లు తెలియజేశారు. 11 రకాల పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఇందులో ఇది వరకు మూడు వేలున్న పింఛను ఇప్పుడు నాలుగు వేలకు పెంచారు. అదే విధంగా వికలాంగులు, కుష్టు రోగులకు మూడు వేల నుంచి ఆరు వేలకు పింఛను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం చేసింది.

ఉరవకొండలో ఆర్థికమంత్రి..
ధర్మవరంలో వైద్యశాఖ మంత్రి పంపిణీ

ఉరవకొండలో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొని ప్రారంభించనున్నారు. ఇక ధర్మవరం నియోజకవర్గంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ లబ్ధిదారులకు పింఛన్లను అందిస్తున్నారు. ఇతర నియోజకవర్గాల్లో ఆయా ఎమ్మెల్యేలు పాల్గొనున్నారు. వీరితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆ పార్టీ పిలుపునిచ్చింది. దీంతో ఆ పార్టీ నేతలు కూడా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే అమలు చేస్తున్న మొదటి కార్యక్రమం కావడంతో పెద్దఎత్తున నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చాయి.

ఎన్నికల వ్యయం వివరాలను పరిశీలిస్తున్న అధికారులు

ఎన్నికల ఖర్చు వివరాలు అందించాలి

ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సాధారణ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు వారి ఎన్నికల వ్యయ ఖర్చుకు సంబంధించిన తుది అకౌంట్స్ సమర్పించాలని పార్లమెంటరీ నియోజకవర్గంకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే తెలియజేశారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన అకౌంట్ రీ కన్సలేషన్ మీటింగ్‌లో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గంకు సంబంధించి నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్, రాందాస్ టి.కాలే, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, తదితరులతో కలిపి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలాస్ వి.షిండే మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను జిల్లాలో విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వారి రికార్డులను, రిజిస్టర్ లను, అకౌంట్ బుక్‌లను డిఈఎంసికి సమర్పించాలన్నారు. జూలై మూడో తేదీలోపు ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలను అనుసరించాలన్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు అభ్యర్థులు, ఏజెంట్లు చాలా బాగా సహాయ సహకారాలు అందించారన్నారు. వ్యయ పరిశీలకులు జిల్లాకు వచ్చి ఎన్నికలకు సంబంధించి సలహాలు, సూచనలు అందించారని, పరిశీలకులు అందరూ ఎన్నికల్లో చాలా కీలకమైన పాత్ర పోషించారని, వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో డిసిఒ అరుణకుమారి, ఆర్డీవోలు జి.వెంకటేష్, వి.శ్రీనివాసులు రెడ్డి, తాడిపత్రి ఆర్ఒ శిరీష, టూరిజం ఆర్డీ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్ టీం అధికారులు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పేద రైతులపై 'పవర్'గ్రిడ్..!

◆ సాగులో లేరన్న నెపంతో భూమి లాగేసుకునే కుట్ర
◆ మట్టి బకాసురుల అవినీతి దాహానికి బలైన పేద రైతులు
◆ అవినీతికి అధికారుల వెన్నుదన్ను

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

గుంతకల్లు మండల పరిధిలోని తిమ్మాపురం, దోనిముక్కల గ్రామ పొలాల్లో పవర్ గ్రిడ్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇందుకోసం రూ.4కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా రెవెన్యూ అధికారులు భూసేకరణ చేసి దాదాపు 60 ఎకరాలకు పైగా పవర్ గ్రిడ్ అధికారులకు భూమిని అప్పగించారు. ఇందులో ఇద్దరు రైతులకు మాత్రమే పరిహారం చెల్లించారు. మిగిలిన రైతులు నష్టపరిహారం ఇవ్వలేదు. పరిహారం అడిగితే మీరు సాగులో లేరు కాబట్టి నష్టపరిహారం ఇవ్వడం కుదరదని తెగేసి చెబుతున్నారు. పవర్‌గిడ్‌కు అధికారులు సేకరించిన భూముల్లో 1948 సంవత్సరంలో ఇక్కడ ఆరుగురు రైతులకు ప్రభుత్వం డి పట్టాలు మంజూరు చేసింది. పట్టాదారు పాసుబుక్కులు కూడా వీరి పేరుపైన ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న వీరి భూమికి ఆనుకుని సర్వే నెంబర్ 191Aలో దాదాపు 19 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఈ భూమిలో కొందరు అక్రమంగా మట్టిని తవ్వి(గ్రావెల్) అమ్ముకుని కోట్లు గడించారు. అక్రమ మట్టి వ్యాపారులు రెచ్చిపోయి ప్రభుత్వ భూమితో పాటు డిపట్టా భూముల్లో కూడా తవ్వి వ్యాపారం చేసుకున్నారు. వారి మట్టి దాహానికి హోతూరు భీమక్కకు చెందిన భూమి సర్వేనెంబర్ 191బిలో 0.75 ఎకరాలు, 192ఎలో 0.27ఎకరాలు, 192బిలో 0.98 ఎకరాల్లో మట్టిని తవ్వేసి సాగుకు పనికి రాకుండా చేశారు. సర్వేనెంబర్ 191బిలో హెచ్.వెంకటేష్ 3.29, మునిస్వామి 2.70, అలివేలు 2.50, సర్వే నెంబర్ 192సిలో షేక్ నసీమా బేగం 2.08 ఎకరాలలో దాదాపు 15 అడుగుల లోతునకు మట్టిని తవ్వారు. మట్టిని తవ్వుతున్న సమయంలో బాధిత రైతులు పలుమార్లు రెవెన్యూ అధికారులు, పోలీసులను కలిసి ఫిర్యాదు చేశారు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. మామూళ్ల మత్తులో జోగిన అధికారులు పేద రైతుల గురించి పట్టించుకోకుండా మట్టిదోపిడీ దారులకు వెన్నుదన్నుగా నిలిచారనే ఆరోపణలు ఉన్నాయి. రైతులకు న్యాయం చేయాలని వామపక్ష పార్టీలు నిరసనలు చేపట్టినప్పుడు నామమాత్రపు జరిమానాలు విధించి చేతులు దులుపుకున్నారే తప్పా పేద రైతులకు న్యాయం జరిగేలా శాశ్వత చర్యలు తీసుకోలేదు.

నాడు ఎర్రమట్టి అక్రమ తరలిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోకుండా రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వదిలేశారు. రాత్రిళ్లు పదుల సంఖ్యతో ట్రాక్టర్లతో భూముల్లో మట్టిని తరలించి పెద్దపెద్ద గోతులు పెట్టి వ్యవసాయానికి పనికి రాకుండా మార్చేశారు. అక్రమ వ్యాపారులు బరిని తెగించినా వారిని కట్టడి చేయడంలో విఫలం అయ్యారు. ఇప్పుడు ఏకంగా పేదల భూమలను పూర్తిగా లాగేసుకునే కుట్రకు తెరలేపారు. సాగులో లేరన్న నెపం చూపి భూములను స్వాధీనం చేసుకునే చర్యలకు ఉపక్రమించారు. దీంతో పేద రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

పరిహారమే కాదు.. భూమే లాగేసుకుంటున్నారు..!

పవర్ గ్రిడ్ పుణ్యమా అంటూ పరిహారం చెల్లిస్తారని ఆశపడ్డ రైతులకు అధికారుల నిర్లక్ష్యం మెదటికే మోసం జరుగుతోంది. సాగులో లేరన్న సాకుతో రెవెన్యూ అధికారులు భూమి వారిది కాదంటూ మొత్తానికే అన్యాయం చేసేలా చర్యలకు ఉపక్రమించారు. ఇప్పటికే భూమిని స్వాధీనం చేసుకుంటున్నామని సంబంధిత బాధిత రైతులకు నోటీసులు పంపారు. దీంతో బాధిత రైతులకు దిక్కుతోచక ఎవరిని ఆశ్రయించాలో అర్థం కాక ఆందోళనలో పడ్డారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి పేద రైతులకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

టిడిపి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆందోళన

మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి -అనంతపురం

ఉరవకొండలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ పెద్ద ఎత్తున "ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం" చేయాలని వైసిపి నియోజకవర్గ కమిటీ తీర్మానించింది. ఆదివారం వైసిపి జిల్లా కేంద్ర కార్యాలయంలో ఉరవకొండ నియోజకవర్గం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్‌ఛార్జి వై.విశ్వేశ్వర్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నర్సింహయ్య, వైఎస్సాటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి.రమణ, వైఎస్సార్ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు సిపి వీరన్న, పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి అధికారం చేపట్టిన మరుక్షణం నుంచే ఉరవకొండలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, తెలుగుదేశం శ్రేణులు విచ్చల విడిగా దాడులు కొనసాగిస్తున్నారని చెప్పారు. వైసిపి ప్రజాప్రతినిధులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ దుశ్చర్యలను ఆపడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇలాంటి అప్రజాస్వామ్య విధానాలను సహించేది లేదన్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే వారికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇందులో భాగంగా ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో త్వరలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప వైసీపీ కన్వీనర్ రామాంజనేయులు, ఉరవకొండ జడ్పిటిసి పార్వతమ్మతో నియోజకవర్గంలోని వైసిపి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పంట సాగులో విత్తన శుద్ధి తప్పనిసరి

శ్రీసత్యసాయి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వైవి.సుబ్బారావు

వైవి.సుబ్బారావు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

'ఖరీఫ్ సీజన్‌లో పంట సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. వర్షాధార పంటలైన వేరుశనగ, కంది, పెసర, ఉలవ, పంటలను సాగు చేయడానికి రైతులు సన్నద్ధమవుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో బాగానే వర్షాలు కురిసినందున రైతులు మరోసారి పంట సాగును మెదలు పెట్టనున్నారు. ఈ నేపథ్యంలో రైతులు సాగుపై తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది' అని సత్యసాయి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వైవి.సుబ్బారావు తెలిపారు. జిల్లా సాగు విస్తీర్ణం, విత్తన పంపిణీ తదితర అంశాలపై ఆయన ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో పలు విషయాలను తెలిపారు.

ప్రశ్న:జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం ఎంత? ఎంత విస్తీర్ణంలో సాగు అవుతుంది.?

జెడి: శ్రీ సత్యసాయి జిల్లాలో 2,89,601 హెక్టార్ల సాధారణ సాగు విస్తీర్ణం ఉంది. ఇందులో సుమారు 1,73,760 హెక్టార్ల సాగు చేసే అవకాశం ఉంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో మే, జూన్ నెలల్లో కురిసిన వర్షాలకు రైతులు తమ భూములను దుక్కి దున్ని చదును చేసుకుంటున్నారు. ఈ నెలాఖరు నుంచి జూలై నెల ఆఖరి వరకు వేరుశనగ పంటతో పాటు అంతర్ పంటలు కూడా వేసుకోవచ్చు.

ప్రశ్న:ఏఏ విత్తనాలు ఎంత సబ్సిడీతో పంపిణీ చేయనున్నారు.?

జెడి: జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో 97,866 క్వింటాళ్ల వేరుశనగ విత్తనం పంపిణీ చేయాలన్న లక్ష్యంతో ఉన్నాం. ఇప్పటికే ఆర్‌బికెల్లో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు వేరుశనగ విత్తన పంపిణీ జరుగుతోంది. కదిరి కె6 రకం వేరుశనగ ఒక బస్తా (30 కిలోలు) పూర్తి ధర 2850 రూపాయలు కాగా ఇందులో సబ్సిడీ పోను 1710 రూపాయలకు రైతులకు పంపిణీ చేస్తున్నాం. వేరుశనగ పంటలో అంతర్ పంటలైన కంది, పెసర, అలసంద, కొర్ర, ఉలవ తదితర విత్తనాలు పంపిణీ చేస్తున్నాం. కంది నాలుగు కిలోల బస్తా ధర 30 శాతం సబ్సిడీ ఫోను 391.50 రూపాయలకు పంపిణీ చేస్తాం. పెసర నాలుగు కిలోల బస్తా ధరలో 30 శాతం సబ్సిడీ పోను 364 రూపాయలు, కొర్ర రెండు కిలోల బస్తాకు 50 శాతం సబ్సిడీతో రైతులకు పంపిణీ చేస్తాం.

ప్రశ్న: వేరుశనగ, చిరుధాన్యాలు ఎప్పటిలోగా విత్తుకోవచ్చు.?

జెడి: వర్షాలు క్రమం తప్పకుండా పడితే జులై ఆఖరి వరకు వేరుశనగ విత్తుకోవచ్చు. ఇది మంచి అదునుగా ఉంటుందని అధిక దిగుబడి వస్తుందని రైతులు కూడా భావిస్తారు. ప్రత్యామ్నాయ పంటలైన కంది, పెసర, కొర్ర, అలసంద, ఉలవ పంటలను ఆగస్టు వరకు విత్తుకోవచ్చు. రాగి పంటను కూడా జులై ఆఖరి వరకు విత్తుకోవచ్చు. చిరుధాన్యాలకు ఇప్పుడు మంచి డిమాండ్ ఉంది. ఆదిశగా చిరుధాన్యాల సాగుకు ముందుకు రావాలి.

ప్రశ్న:రైతులకు మీరు ఇచ్చే సూచనలు సలహాలు ఏమిటి.?

జెడి: రైతులు తప్పనిసరిగా విత్తనం శుద్ధిని ఆచరించి విత్తనం విత్తుకోవాలి. దీనివల్ల పంటలకు తెగుళ్ల చీడపీడలు బెడద తప్పుతుంది. అంతేగాక అంతర పంటలు పెట్టుకుంటే కొంతమేరకైనా చీడల నుంచి కాపాడుకోవచ్చు. వ్యవసాయ శాఖ అధికారులు సలహా మేరకు ఎరువులు మందులు వాడకం చేపట్టి సాగు ఖర్చులు తగ్గించుకోవాలి. పంటల సాగుకు ముందు పొలాన్ని లోతుగా దున్నాలి. ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు సూచనలను పాటించాలి.

పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో సోమవారం నాడు సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సర్వం సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ తెలియజేశారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్లో పింఛన్ల పంపిణీపై విలేకరులతో మాట్లాడారు. ఈనెల పింఛనుతో పాటు ఏప్రిల్ నుంచి 11 రకాల పింఛన్లకు సంబంధించిన మూడు నెలల అరియర్స్ కూడా ఇవ్వబోతున్నామన్నారు. 11 కేటగిరీల వాళ్లకు పెన్షన్‌ల మొత్తాన్ని 3,000 రూపాయల నుంచి 4,000 రూపాయలకు పెంచినట్లు చెప్పారు. లబ్ధిదారులు వారి చిరునామాలో ఉదయం 6 గంటల నుంచి అందుబాటులో ఉండాలని సూచించారు. సోమవారం ఒక్కరోజే 100 శాతం పంపిణీ చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. జూలై ఒకటో తేదీన జిల్లాలో 2,89,508 మంది లబ్ధిదారులకు 197.44 కోట్ల రూపాయలను అందజేస్తున్నామన్నారు. సోమవారం నాడు ఇంటి వద్దకే వచ్చి సచివాలయ ఉద్యోగులు పింఛన్లు అందిస్తారన్నారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియకు అందరూ సహకరించాలని కోరారు.

యథావిధిగా రేషన్ పంపిణీ

కళ్యాణదుర్గం : రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ యథావిధిగా నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో రాణి సుశ్మిత తెలిపారు. ఆదివారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఇదివరకు సరుకులు అందిస్తున్న ఎండియు వాహనాల ద్వారానే ఈ నెలలో కూడా సరుకులు అందజేయనున్నట్లు చెప్పారు. ఒకటో తేదీ నుంచి 10వ తేదీ లోపు సరుకులు అన్ని గ్రామాల లబ్ధిదారులకు అందజేయనున్నట్లు చెప్పారు.

విరిగిన విద్యుత్ స్తంభం

పామిడి : స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఎడమ వైపున కాలువను ఆనుకొని ఉన్న 11 కె.వి. డమ్మీ లైన్ వైరు కలిగి ఉన్న విద్యుత్ స్తంభం ఆదివారం ఉన్నఫళంగా పడిపోయింది. డ్రెయినేజీ నీటి వల్ల అడుగుభాగం దెబ్బతిందని, పశువులు పోట్లాడుతూ వెళ్లి ఆ స్తంభానికి తగలడం వల్ల అది విరిగిపోయి కింద పడిందని స్థానికులు తెలిపారు. ఈ విషయమై ఫోన్ ద్వారా విద్యుత్ అధికారులను సంప్రదించగా 11 కెవి డమ్మీ లైన్ వైరు కలిగిన విద్యుత్ స్తంభాన్ని అక్కడున్న ట్రాన్స్‌ఫార్మర్‌కు సపోర్టుగా పెట్టినట్లు తెపారు. పడిపోయిన విద్యుత్ స్తంభం స్థానంలో నూతన స్తంభాన్ని కాలువకు దూరంగా ఏర్పాటు చేస్తామన్నారు.

నాగిరెడ్డిపల్లిలో పారిశుధ్య చర్యలు

నీటి ట్యాంకును శుభ్రం చేస్తున్న పంచాయతీ సిబ్బంది

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లిలో పారిశుధ్య పనులు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి కొల్లప్ప తెలిపారు. తాగునీరు కలుషితం కావడంతో గ్రామస్తులు వాంతులు, విరోచనాల బారిన పడ్డారు. ఆదివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ట్యాంకుల క్లీనింగ్, వీధుల్లో బ్లీచింగ్ చల్లడం, ఇంటింటికి వెళ్లి ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం నాగమణి, ఎంఎల్‌హెచ్‌పి ప్రియాంక, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు హనుమంతు, వన్నూరుస్వామి పాల్గొన్నారు.

ఏరులై పారుతున్న కర్నాటక మద్యం

◆ నిస్తేజంగా అధికార యంత్రాంగం
◆ ప్రక్షాళన దిశగా కొత్త ప్రభుత్వం

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

గత ప్రభుత్వం దశలవారీ మద్య నిషేధం పేరుతో నూతన మద్యం పాలసీని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా మద్యం షాపుల నిర్వహణను స్వయంగా ప్రభుత్వమే చేపట్టింది. మద్యం ధరలను సైతం విపరీతంగా పెంచేసింది. దీంతో సరిహద్దు రాష్ట్రమైన కర్నాటక నుంచి మద్యం అక్రమంగా రవాణా కావడం మొదలైంది. దీన్ని నివారించేందుకు గత ప్రభుత్వం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోను ఏర్పాటు చేసింది. దీని ద్వారా మద్యం అక్రమ రవాణా కొద్దిగా తగ్గింది. అయితే అనూహ్యంగా 2024 ఎన్నికల్లో ప్రభుత్వం మారింది. ప్రభుత్వం మారడంతో మద్యం పాలసీపై పలు రకాల చర్చలు మొదలయ్యాయి.

ప్రక్షాళన దిశగా కొత్త ప్రభుత్వం

ప్రభుత్వం మారడంతో గత ప్రభుత్వానికి కొమ్ము కాసిన అధికారులను ప్రక్షాళన చేస్తామని ప్రస్తుత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఎక్సైజ్, సెబ్ అధికారుల్లో కలవరం మొదలైంది. అసలు తాము ఉంటామో, బదిలీ అవుతామోనన్న అయోమయంలో పడ్డారు. దీనికి తోడు జూలై 1 నుంచి కొత్త మద్యం పాలసీ వస్తుందన్న పుకారు మొదలైంది. దీంతో సెబ్, ఎక్సైజ్ యంత్రాంగం పూర్తిగా నిస్తేజంగా మారింది. దీన్ని వరంగా మార్చుకున్న మద్యం స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు. అనంతపురం జిల్లాలోని గ్రామాలకు కర్నాటక రాష్ట్రం బళ్లారి జిల్లాలోని రూపనగుడి నుంచి, చెళ్లికెర సమీపాన ఉన్న జాలేటి నుంచి కర్నాటక మద్యాన్ని యథేచ్ఛగా జిల్లాలోకి అక్రమ రవాణా చేస్తున్నారు. కర్నాటక ప్రభుత్వం మద్యం ధరలు పెంచినప్పటికీ ఆంధ్రప్రదేశ్ కన్నా ధరల్లో భారీగా వ్యత్యాసం ఉండటంతో అక్రమ మద్యం ఏరులై పారుతోంది. ఇప్పటికైనా సెబ్, ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకుని గ్రామాల్లో కర్నాటక మద్యం అమ్మకాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

నరసింహులు సేవలు ఆదర్శనీయం

నరసింహులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు

ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్‌కు సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉపాధ్యాయుడిగా, ఉపాధ్యాయ సంఘం నాయకుడిగా విద్యారంగానికి ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నర్సింహులు అందించిన సేవలు ఆదర్శంగా ఉన్నాయని పలువురు వక్తలు తెలిపారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఉపాధ్యాయుడు బి.నరసింహులు ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. కెవిఎస్ఆర్ బాలికల జూనియర్ కళాశాలలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, అనంతపురం మాజీ శాసనసభ్యులు అనంత వెంకటరామ రెడ్డి, మాజీ ఏడీసీసీ ఛైర్‌పర్సన్ కుమారి లిఖిత, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, విద్యాశాఖ అధికారి బి.శ్రీనివాసరావు, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి, వేణుగోపాల్, రఘురాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్మ, నర్సింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరంతా నరసింహులు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, అశోక్ కుమార్, శ్రీనివాసులు చంద్ర, ముత్యాలప్ప, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్షులు లింగమయ్య, జిలాన్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పాఠశాల ప్రధానోపాధ్యాయుడుకి సన్మానం..

అనంతపురం కార్పొరేషన్ : అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న డి.వెంకటేష్ ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ హరిబాబు, మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శి సంఘం శ్రీనివాసులు, రెవెన్యూ ఆఫీసర్ సతీష్, ఉపాధ్యాయులు పాల్గొని సత్కరించారు. శాలువా కప్పి, మెమెంటో అందజేశారు.

'దుర్గం' పోస్టాఫీస్‌లో సిబ్బంది కొరత.!

సేవల్లో జాప్యం.. ఖాతాదారుల గగ్గోలు

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని తపాలా కార్యాలయంలో అధికారులు, సిబ్బంది కొరత కారణంగా తపాలా సేవలు లోపించాయి. తపాలా శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వ పొదుపు, బ్యాంకింగ్, బీమా, రిజిస్ట్రర్డ్, మని ఆర్డర్లు, స్పీడ్ పోస్టు, ఆధార్, తదితర సేవలు అందిస్తోంది. అయితే అధికారులు, సిబ్బంది కొరత కారణంగా ఆయా సేవలు ప్రజలకు సక్రమంగా అందడం లేదు. రాయదుర్గం తపాలా సబ్ డివిజన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ పోస్టు గత అక్టోబర్ నుంచి ఖాళీగా ఉంది. దీనికి తోడు రాయదుర్గం సబ్ ఆఫీస్ నుంచి ఒకరిని డిప్యుటేషన్‌పై ఇన్‌స్పెక్టర్ కార్యాలయానికి బదిలీ చేశారు. సబ్ పోస్టాఫీస్‌లో పోస్ట్ మాస్టర్ పోస్టు 9 ఏళ్లుగా ఖాళీగా ఉంది. ఆరుగురు సిబ్బంది ఉండగా ఇద్దరు బదిలీ(కణేకల్, గుంతకల్లు) అయ్యారు. నలుగురిలో ఒకరిని బళ్లారి జిల్లా కార్యాలయానికి డిప్యుటేషన్ మీద పంపగా మరో ఇద్దరు గుమ్మఘట్ట, ఉడేగోళం పోస్టాఫీస్‌లో డిప్యుటేషన్‌పై పని చేస్తున్నారు. ఇదిలా ఉండగా పోస్టాఫీస్ బయట వాహన పార్కింగ్ లేదని, లోపల టేబుల్, తాగునీరు, తదితర కనీస సౌకర్యాలు లేవని ఖాతాదారులు పేర్కొంటున్నారు. కొన్నేళ్లుగా జనరేటర్ పనిచేయడంలేదు. ఎప్పుడూ ఏదో ఒక సమస్య వేధిస్తోంది. ప్రింటర్ తరచూ మొరాయిస్తోంది. రాయదుర్గంలో 4 పోస్టాఫీసులు ఉండేవి. లక్ష్మీ బజార్ పోస్టాఫీస్‌ను మూసేసి మెచ్చిరి గ్రామానికి తరలించారు. బజారు పోస్టాఫీస్‌ను మూసేసి మూడేళ్లకు పైగా గడిచింది. పున:ప్రారంభించాలని పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేదు. కోటలో బ్రాంచ్ ఉన్నా అక్కడి కంప్యూటర్ సేవలన్నీ ఓబుళాచారి రోడ్డులో ఉన్న ఆఫీసులోనే చేయాల్సి ఉంది. పట్టణ జనాభా 75 వేలకు పైగా ఉన్నప్పటికీ కేవలం ఒకే ఒక సబ్ ఆఫీస్ నడవడం, అందులో అధికారులు, సిబ్బంది కొరత కారణంగా ప్రజలకు ఆశించిన స్థాయిలో తపాలా సేవలు అందడం లేదు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు కార్యాలయంలో టేబుళ్లు, స్టేషనరీ, తాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఓబుళాచారి రోడ్డులోని సబ్ పోస్టాఫీస్ (అద్దె భవనం)

క్యాన్సర్‌పై భయం వీడి అవగాహన పెంచుకోండి

నగర మేయర్, కమిషనర్ పిలుపు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

క్యాన్సర్ అంటే చాలా మందికి భయం ఉంటుందని, ఇకనై భయం వీడి అవగాహన పెంచుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని నగర మేయర్ మహమ్మద్ వసీం, కమిషనర్ మేఘస్వరూప్ సూచించారు. నగరంలోని రోటరీ పాఠశాలలో ఆదివారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల, ప్రభుత్వ వైద్య కళాశాలలోని వైద్య బృందం చేత నగరపాలక సంస్థ మహిళా ఉద్యోగులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. కమిషనర్, మేయర్ మాట్లాడుతూ మహిళల కోసం ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఇన్నర్ వీల్ క్లబ్ బృందానికి అభినందనలు తెలిపారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, అవగాహన కార్యక్రమం నిర్వహించడం చాలా ఉపయోగకరం అన్నారు. క్యాన్సర్ భయంకరమైన వ్యాధి అనే అభిప్రాయాన్ని మనసులో నుంచి చెరిపేయాలని హితవు పలికారు. వ్యాధిని ప్రారంభంలో గుర్తిస్తే నిర్మూలించటం సులభతరం అన్నారు. మహిళలు తరచూ ఖచ్చితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని, అనుమానం నివృత్తి చేసుకోవాలని సూచించారు. మహిళల్లో ఎక్కువగా రొమ్ము క్యాన్సర్(బ్రెస్ట్)తో ఇబ్బంది పడుతున్నారు. ప్రారంభ దశలోనే గుర్తిస్తే జీవితం సాఫీగా సాగుతుందని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలన్నారు. ప్రస్తుతం వైద్యరంగంలో ఎంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు అందుబాటులో ఉండడంతో ఏ తరహా వ్యాధులనైనా సులభంగా నయం చేయడానికి అవకాశం ఏర్పడిందన్నారు. అనంతపురంలో కూడా ప్రభుత్వ వైద్యశాల, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉండడంతో అనుభవజ్ఞులైన వైద్యులతో సేవలు పొందడానికి అవకాశం ఉందని వైద్యుల సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, కార్పొరేటర్ అబూసలేహా, మాజీ ఛైర్మన్ మేడా రామలక్ష్మి, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి లక్ష్మి, డాక్టర్లు అరుణ, మనోరంజన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ వసీం, కమిషనర్ మేఘస్వరూప్

పింఛను పంపిణీపై అవగాహన

ప్రజాశక్తి-నార్పల

జులై 1వ తేదీ పండుగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ చేయాలని టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. నార్పలలో పింఛన్ల పంపిణీపై ఆదివారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో రాముడు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు ఆకుల విజయ్‌కుమార్(బాబు) హాజరై మాట్లాడారు. సిఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛను సొమ్మును రూ. 4 వేలకు పెంచారని, గడిచిన 3 నెలలకు సంబంధించి రూ. 3వేలతో కలిపి జులై 1వ తేదీ రూ. 7వేలు ఇచ్చేందుకు సర్వం సిద్ధం చేశారని తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బందికి సహకరిస్తూ సోమవారం ఉదయం 6 గంటల నుంచే ఇంటింటికీ వెళ్లి పండుగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ శైలజారాణి, మేజర్ పంచాయతీ సర్పంచి సుప్రియ, టిడిపి నాయకులు ప్రతాప్‌చౌదరి, జనసేన నాయకులు రామకృష్ణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను పంపిణీపై మండలంలోని గుమ్మేపల్లి, కల్లుమడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గుమ్మేపల్లి సర్పంచి దేగల లలితమ్మ, టిడిపి జిల్లా అధి కార ప్రతినిధిదేగల కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచి దేగల లలితమ్మ మాట్లాడుతూ ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వృద్ధులు, వికలాంగుల పింఛను సొమ్మును రూ. 4వేలకు పెంచారన్నారు. సోమవారం పింఛను పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా జరుపుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రఫీ, నాగరాజు, నాయకులు చిట్టి , కంబగిరి, రంగయ్య, సుధాకర్, పాల్గొన్నారు.

నార్పలలో అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈఓఆర్‌డీ శైలజారాణి

పామిడి : స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈఓఆర్‌డీ శశికళ, పంచాయతీ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం సామాజిక పింఛన్ల పంపిణీపై గ్రామసభ నిర్వహించారు. ఈఓఆర్‌డీ శశికళ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు పెంచిన పింఛన్ సొమ్ము రూ. 7వేలను సోమవారం ఉదయం 6 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయాలన్నారు. పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొనే సచివాలయ, పంచాయతీ సిబ్బందికి మెప్మా ఆర్పీలు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు సహాయకులుగా ఉండాలన్నారు. టిడిపి సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ గౌస్, బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, అనుంపల్లి శివ, పశువుల శ్రీరాములు తదితరులు హాజరై మాట్లాడారు. అన్ని విభాగాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు జులై 1వ తేదీ పెంచిన పింఛను సొమ్ము ప్రభుత్వం అందజేస్తుందన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు సత్య, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్లు ఖాజామైనుద్దీన్, అబ్దుల్ హుస్సేన్, బిల్ కలెక్టర్ శీన, నాగరాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ఎఎస్ఐ దేవదాసు దంపతులను సన్మానిస్తున్న సిఐ ప్రవీణ్‌కుమార్

ఎఎస్ఐ దంపతులకు సన్మానం

బెళుగుప్ప : ఎఎస్ఐ దేవదాసు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిందుకు ఎంతో కృషి చేశారని, విధి నిర్వహణలో ఆయన సేవలు మరువలేనివని ఉరుకొండ రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎఎస్ఐగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఎఎస్ఐ దేవదాసు దంపతులను ఆదివారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పలువురు మాట్లాడుతూ దేవదాసు పోలీసు శాఖలో 34 ఏళ్లుగా విధులు నిర్వహిస్తూ వివిధ సమస్యలతో స్టేషన్‌కు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించడంతో పాటు కేసులు నమోదు చేయకుండా వారి సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. అలాంటి వ్యక్తి ఉద్యోగ విరమణ పొందడం ఒకింత బాధాకరంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు శివ, రామదాసు, జమేదారు నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేద కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం

నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేద కుటుంబా నికి 2 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం ప్యాకెట్, రూ. 3 వేల నగదును ట్రస్ట్ ఛైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి అందజేశారు. ఎస్కే యూనివర్సిటీ సమీపంలోని ఇటుకలపల్లి గ్రామా నికి చెందిన మీనా భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమెకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమా రుడు సంతానం. ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబానికి నిర్మలమురళి నిత్యావ సరాలు అందజేశారు. నిర్మలమురళి మాట్లాడుతూ పేదలకు నిత్యసురభి ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్నవారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అశోక్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న నిర్మలమురళి

మృతుని కుటుంబానికి టిడిపి నాయకుల పరామర్శ

గుత్తి : పట్టణంలోని 15వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన మాతంగి ఎల్లప్ప(69) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే టిడిపి నాయకులు గుమ్మనూరు శ్రీధర్ ఎల్లప్ప ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు పి.రవితేజ, నగదాని జయన్న, నగదాని సత్య, మాతంగి నారాయణ, టి.సుధాకర్, కొత్తపేట సూరి, రాము, కంబగిరి, మందల నాగరాజు, బండల ప్రసాద్, కమ్మ సేవా సంఘం అధ్యక్షుడు బోర్ వెల్ నాగరాజు, పాత్రికేయుడు ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి ఉత్సవ విగ్రహాల వితరణ

నార్పల : స్థానిక అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆదివారం డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి (జమ్మలమడుగు డాక్టర్) కుమారుడు డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, హరితరెడ్డి దంపతులు రూ. 55 వేల విలువ చేసే నరసింహస్వామి, లక్ష్మీదేవి ఉత్సవ విగ్రహాలను ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మేంద్రస్వామికి అందజేశారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సొంత గ్రామం లో ఆలయాలకు తనకు తోచిన సాయం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో నార్పల సత్యనారాయణరెడ్డి, భాస్కర్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

పెద్దపప్పూరు : మండలంలోని తబ్జుల గ్రామానికి చెందిన శ్రీరంగనాథ అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు కాపు కాచి దాడి చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ గౌస్‌బాషా తెలిపారు. అతడి నుంచి 50 మద్యం బాటిళ్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని, అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అంతకుముందు స్థానిక ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్‌పై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నరసింహ స్వామి, లక్ష్మీదేవి విగ్రహాలను అందజేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

కళ్యాణదుర్గంలో ఎలుగుబంటి సంచారం

భయాందోళనలో జనం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో శనివారం రాత్రి ఎలుగుబంటి సంచరించిందని స్థానికులు పేర్కొన్నారు. చీకటి పడగానే కొండ సమీపంలోని పార్వతీనగర్, దేవరమ్మ కాలనీల్లో ఎలుగుబంటి సంచరిస్తుందని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఎలుగుబంటి జనావాసాల మధ్య సంచరిస్తూ ఇళ్ల సమీపంలోని పండ్ల చెట్లను ఎక్కుతున్నాయని, దీంతో భయం గుప్పిట్లో జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొన్నా వన్యమృగాలను అరికట్టడంలో అటవీ శాఖ అధికారులు విఫలం అయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా మారంపల్లికాలనీ, పార్వతీనగర్, దేవరమ్మ కాలనీ, కోటవీధి, తదితర ప్రాంతాల్లో ఎలుగబంట్లు, చిరుతలు సంచరిస్తూ స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇకనైనా అటవీ శాఖ అధికారులు స్పందించి వన్యమృగాల నుంచి రక్షణ కల్పించాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.

ఎండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీ

గుత్తి : జులై 1వ తేదీ నుంచి ఎండియు వాహనాల ద్వారా రేషన్ కార్డుదారులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తామని తహశీల్దార్ బి.భారతి, సిఎస్‌డిటి కె.సూర్యనారాయణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

ఇంటి వద్దకే రేషన్ బియ్యం

బొమ్మనహాల్ : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రేషన్‌కార్డుదారులకు బియ్యం, నిత్యావసరాలు ఇంటి వద్దకే అందించాలని జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చినట్లు తహశీల్దార్ రామాంజనమ్మ తెలిపారు. ఎండియు వాహనాల సాయంతో రేషన్ బియ్యం పంపిణీ చేస్తామని, ఎవరూ రేషన్ షాపు వద్దకు వెళ్లవద్దని సూచించారు.

అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ

గుత్తి : పట్టణంలోని ఐడియల్ యూత్ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. ఐడియల్ యూత్ మూ మెంట్ అధ్యక్షుడు జిలాన్ తన దుకాణం వద్ద 25 మంది అనాథ పిల్లలకు ఉచితంగా దుస్తులు అందజే శారు. కార్యక్రమంలో ఐడియల్ యూత్ మూమెంట్ షరీఫ్, లాలెప్ప, తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఐడియల్ యూత్ మూమెంట్

బాలికల కళాశాలకు గ్రహణం!

నాలుగేళ్లయినా వినియోగంలోకి రాని భవన సముదాయం
అరకొర సౌకర్యాల మధ్య విద్యార్థినుల చదువులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండల కేంద్రమైన బొమ్మనహాల్‌లో కస్తూరిబా గురుకుల పాఠశాల నుంచి పదోన్నతి పొందిన బాలికల కళాశాల భవన సముదాయానికి 2020లో వైసిపి ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి రూ. 1.6 కోట్ల వ్యయంతో ప్రణాళికలు సిద్ధం చేసి భూమిపూజ కూడా చేశారు. వందల సంఖ్యలో బాలికలు ఉన్న ఈ కళాశాలకు 10 గదులు, 5 మరుగుదొడ్లతో భవన సముదాయా న్ని రెండేళ్లలో పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అప్పటి ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇప్పటి వరకూ భవన నిర్మాణం పూర్తయింది కానీ ఫ్లోరింగ్, తలుపులు, మెట్లు, మరుగుదొడ్లు, పెయింటింగ్, డ్రెయినేజీ, సైడ్ కాలువలు, కళాశాల ఆవరణలో పనులు పెండింగ్ ఉన్నాయి. దీంతో కళాశాల భవనం ఎప్పటికి వినియోగంలోకి వస్తుందోనని విద్యార్థులు, వారి తల్లిదండ్రు లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రెండేళ్లలో పూర్తి కావాల్సిన భవనం నాలుగేళ్లు గడుస్తున్నా అసంపూర్ణంగా ఉండడం విద్యార్థులకు శాపంగా మారిందని స్థానికులు అంటున్నారు. విధిలేని పరిస్థితుల్లో రెండేళ్లుగా స్కూల్ భవనంలోనే జూనియర్ కళాశాల నిర్వహిస్తున్నారు. భోజన వసతి, మరుగుదొడ్లు, తరగతి గదులు సరిగా లేకపోవడం వల్ల బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా మరో 12 రోజుల్లో కళాశాలను కస్తూరిబా గురుకుల పాఠశాల వారికి అప్పగిస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకరయ్య తెలిపారు. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యం వీడి భవన నిర్మాణం పూర్తి చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

నిర్మాణంలో ఉన్న బాలికల జూనియర్ కళాశాల భవన సముదాయం

నేడు పింఛన్ల పంపిణీ.. పాల్గొననున్న మంత్రి కేశవ్

ప్రజాశక్తి-వజ్రకరూరు

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'ఎన్టీఆర్ భరోసా పింఛను' పండుగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం(నేడు) ఉరవకొండ పట్టణంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొననున్నారు. పట్టణంలోని పాతపేట శ్రీఆంజనేయస్వామి ఆలయం వద్ద పింఛను పంపిణీ కార్యక్రమం ఉదయం 7 గంటలకు ప్రారంభమై పట్టణంలోని వివిధ వార్డుల్లో కొనసాగుతుంది. కార్యక్రమంలో టిడిపి శ్రేణులు, లబ్ధిదారులు పెద్దఎత్తున పాల్గొనాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు.

పింఛను పంపిణీలో అలసత్వం వద్దు
ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

శింగనమల : 'ఎన్టీఆర్ భరోసా పింఛను' పంపిణీలో ఏమాత్రం అలసత్వం వహించరాదని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఎంపీడీఓలకు సూచించారు. నియోజకవర్గంలోని గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు, శింగనమల మండలాల్లో అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో 'ఎన్టీఆర్ భరోసా పింఛను' పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని ఎమ్మెల్యే ఆదివారం క్యాంప్ ఆఫీస్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా మండలాల ఎంపీడీఓలకు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. సోమవారం ఉదయం 6 గంటల నుంచి పింఛనుదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను సొమ్ము అందజేయాలని సూచించారు. ఈ విషయంలో ఎంపీడీఓ కార్యాలయ అధికారులు, గ్రామ పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు ఏమాత్రం అలసత్వం వహించవద్దని పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో డయేరియా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కళ్యాణదుర్గం : ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సోమవారం నియోజకవర్గ వ్యాప్తం గా విస్తృత పర్యటన చేయనున్నారు. ముందుగా కళ్యాణదుర్గం మండలంలోని గోళ్ల, ముద్దినాయన పల్లితో పాటు బ్రహ్మసముద్రం, శెట్టూరు, కుందుర్పి, కంబదూరు మండలాల్లో పర్యటిస్తారన్నారు. సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పింఛనుదారులకు రూ. 7వేల పింఛను అందజేస్తా రని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి తెలిపారు.

చెట్లను రక్షించి జీవకోటికి ప్రాణం పోద్దాం

ప్రజాశక్తి-వజ్రకరూరు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి జీవకోటికి ప్రాణం పోద్దామని నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ పిలుపునిచ్చారు. ఉరవకొండ పట్టణ సమీపంలోని నెరిమెట్ల రోడ్డుకు దగ్గరగా ఉన్న జర్నలిస్టుల కాలనీలో ఆదివారం నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రకాల 50 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పక్కనే నూతనంగా ఏర్పడిన కాలనీలో ప్రజలకు 150 మొక్కలు పంపిణీ చేశారు. ఎస్ఎల్ఎన్ కాలనీలో ఉర్దూ పాఠశాలకు 15, మండలంలోని కొట్టాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో 25, జడ్‌పిహెచ్‌ఎస్ నాగులగుడ్డం పాఠశాలలో 150 మొక్కలు మొత్తం 400 మొక్కలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏటా నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, పంపిణీ చేయడం, సంరక్షణ చేయడం జరుగుతుందన్నారు. గత పదేళ్లలో సుమారు 10 వేల మొక్కలు నాటినట్లు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం మొక్కలు నాటడం తప్ప ఏదీ శాశ్వత పరిష్కారం కాదని, ఊపిరి పీల్చే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఇది అందరి బాధ్యత.. 'రండి మొక్కలు నాటుదాం.. మానవ మనుగడకు ప్రాణం పోద్దాం..'' అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రకృతి సేవా సమితి నాయకులు హనుమంతప్ప, నిస్వార్థ ఫౌండేషన్ ప్రతినిధులు దివాకర్, శేఖర్, భాస్కర్, శర్మాస్, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ చేస్తున్న నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా మా కక్షిదారురాలు అయిన బి.అంజనమ్మ భర్త బి.నాగరాజు, నివాసం డోర్ నెం.21/389/1, యాదవ వీధి, ధర్మవరం టౌన్, శ్రీ సత్యసాయి జిల్లా గారికి హక్కు అనుభవం గల ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని ఏ బ్యాంకులోనైన ఆయకము వుంచి ఋణమును పొందవలెనని అనుకొన్నారు. అయితే ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ పత్రం డాక్యుమెంట్ నెం. 10882/2023 తేది 12-09-2023 బి. అంజినమ్మ భర్త బి.నాగరాజు ధర్మవరం గారి పేరుతో వున్న ఒరిజినల్ పత్రం అనంతపురము, కళ్యాణదుర్గం రోడ్డు రాజు హోటల్ జిరాక్స్ సెంటర్ దగ్గర పోగొట్టుకొనిపోయినది. ఈ విషయము అనంతపురం రూరల్ పోలీస్ స్టేషను నందు పిర్యాదు చేసి వారి నుంచి ఒక సర్టిఫికెట్ పొంది వున్నావని తెలిపి యున్నారు. కావున ఎవరికైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి గానీ సదరి పత్రం గురించి గానీ ఆక్షేపణలున్నచో ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోపల మాకు తెలుపగోరుచున్నాము.

షెడ్యూలు:

అనంతపురం రి॥డి॥ అనంతపురం సబ్॥డి॥కి చేరిన అనంతపురం రూరల్ మండలం పాపంపేట గ్రామ పొలం నారాయణపురం పంచాయితీ ఏరియాలోని ఆస్తి వివరం: **బాబు వివరం:** సర్కారు ఖుష్కి, సర్వే నెం.13, ఎ.సి:9.00 పైకి ఎ.సి.0.04 ప్లాటు నెం.93 పైకి తూర్పు దిశన ఎ.సి.0.02 1/2, హెచ్.యస్.:0.010. చెక్కుబంది: తూర్పు 25అ॥రోడ్డు, దక్షిణం:30అ॥రోడ్డు, పడమర: ఇదే ప్లాటు పైకి నేను యస్.జగదీశ్వర్, వి.రామాంజనేయులు వీర్లకు GPA ద్వారా ఇచ్చిన ఒకటిన్నర సెంటు గల ప్లాటు, ఉత్తరం:ప్లాటు నెం.94. కొలతలు: తూర్పు-పడమర 36అ॥ లేక 10.98మీటర్లు, ఉత్తరం-దక్షిణం:30 అ॥ లేక 9.14 మీటర్లు.

ఎ. సురేష్ కుమార్ అడ్వకేట్
అనంతపురము సెల్: 9440204098

బాలుడితో మాట్లాడుతున్న ఎంఇఓ శ్రీదేవి, ఉపాధ్యాయులు

విద్యార్థుల నమోదు పెంచేందుకు 'విద్యా ప్రవేశం'

పుట్లూరు : ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం పెంచేందుకు ఆదివారం విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు 'విద్యా ప్రవేశం' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని కొండేపల్లి, చింతలపల్లి, రంగరాజుకుంట గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. బడి బయట ఉన్న పిల్లలను తల్లిదండ్రులు బడికి పంపేలా కృషి చేసినట్లు ఎంఇఓ శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి, అలెస్కో గోవిందరెడ్డి, కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ గోపాలకృష్ణ, ఎంఇఓలు శ్రీదేవి, ప్రేమ్‌కుమార్ హాజర య్యారు. వారితో పాటు పుట్లూరు కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు పార్థసారథి, మహేశ్వర్‌రెడ్డి, రామదాసు, వెంకటరమణ, సిఆర్‌ఎంటిలు వీరయ్య, లాజరయ్య, జయచంద్ర, నారాయణస్వామి క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

పింఛన్లు, రేషన్ బియ్యం పంపిణీకి సర్వం సిద్ధం

బెళుగుప్ప : మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు జులై నుంచి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు, రేషన్ సరుకులు ఎలాంటి ఇబ్బందులు తెత్తకుండా పింపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేసినట్లు తహశీల్దార్ హరినాథ్‌రావు ఆదివారం తెలిపారు. జులై 1వ తేదీ సోమవారం మండల వ్యాప్తంగా 5,857 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపడుతామన్నారు. అలాగే రేషన్ షాపుల ద్వారా నుండి బియ్యం, జొన్నలు, రాగులు పంపిణీ చేస్తామన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పింఛన్లు, రేషన్ సరుకులను లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, స్టోర్ డీలర్లు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

డాక్టర్స్ డే ప్రత్యేక అనుబంధం
అనంతపురం జిల్లా

8 పేజీలు — 01.07.2024

వైద్యులకు స్ఫూర్తి
బిసి.రాయ్
నేడు అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం
2

వ్యాధుల నియంత్రణకు
ప్రత్యేక దృష్టి
డిఎంఅండ్‌హెచ్‌ఒ బి.భ్రమరాంబ దేవి
2

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి

◆ మాతాశిశు మరణాల నియత్రణకు ప్రత్యేక ప్రణాళికలు
◆ రక్తహీనత నివారణకు చర్యలు
◆ జిల్లా వైద్యాధికారి డా॥ బి.భ్రమరాంబ దేవి

జిల్లా వైద్యాధికారి బి.భ్రమరాంబదేవి

ప్రజాశక్తి - అనంతపురం

వర్షాకాలం మొదలవడంతో జిల్లాలో సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉంది. ఈ వ్యాధులు పెరగకుండా ఇప్పటికే వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశాం. ప్రజా వైద్యానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగేలా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం'.. అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.భ్రమరాంబ దేవి తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె ప్రజాశక్తితో పలు విషయాలను పంచుకున్నారు. రానున్నది వర్షాకాలం కావటంతో క్షేత్ర స్థాయిలో సీజనల్ వ్యాధులు విస్తరించకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసకోవాలి అనే అంశంపై అధికారులు, వైద్యులను సమాయత్తం చేశామన్నారు. యథావిధిగా డ్రైడేను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వర్షాలు కురిస్తే అతిసార, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలకుండా అధికారులతో కలిసి ప్రజలు అవగాహనతో మెలగాలన్నారు. ముఖ్యంగా డయేరియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లుచెప్పారు. డెంగ్యూను కట్టడి చసేందుకు మెడికల్ ఆఫీసర్లకు తగు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు.

రక్తహీనత నివారణకు చర్యలు

జిల్లాలో రక్తహీనత నమోదు అధికంగా ఉండడంతో దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. జిల్లాలో 70 శాతం రక్త హీనత ఉందని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో 4 శాతం సివియర్ రక్తహీనత ఉంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రక్తహీనత ప్రభావం తగ్గించే ప్రణాళికలు సిద్ధం చేశాం.

'వైద్య వృత్తిలో నాన్న బిడ్డగా'...

ఆడబిడ్డ ఎందుకు చదవకూడదు. నువ్వు డాక్టరు అయ్యి పదిమందికి సేవ చేయాలని నాన్న ఇ.కోటయ్య కోరిక మేరకు నేను ఈ రోజు ఈ స్తాయిలో ఉన్నాను. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది. ప్రజలకు ప్రాణాలను పోయటం కోసం ఈ వృత్తిని చేపడతారు. చిన్నప్పుడే అమ్మను కోల్పోయి నాన్న బిడ్డగా వైద్యురాలని అవ్వటంతో పాటు వైద్యులకు దిశానిర్దేశ్యం చేసే గౌరవప్రదమైన స్థాయిని అందుకోవటం గర్వంగా వుంది. తోటి వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు.

ప్రభుత్వ వైద్యశాలల్లో నాణ్యమైన చికిత్సలు

జిల్లా వ్యాప్తంగా 45 పిహెచ్‌సిలు, 25 అర్బన్ హెల్త్ సెంటర్లలో నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. కంప్యూటరైజ్డ్, టెలిమెడిసిన్ వంటి ఆధునిక సౌకర్యాలతో క్షేత్ర స్థాయిలో ప్రజలకు వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి మండలానికి రెండు ఆసుపత్రులు, ఇద్దరు వైద్యులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై ప్రత్యే దృష్టి సారించాం. ప్రతి పిహెచ్‌సిలో ప్రతి నెలా 10, సిహెచ్‌సిలో 60, ఏరియా ఆసుపత్రులలో 120 ప్రసవాలు క్రమం తప్పకుండా జరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. క్షేత్రస్థాయిలో మందుల కొరత రాకుండా ఎప్పటికప్పుడు ఇండెంట్ పెట్టి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. 104, 108, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు ఇబ్బందులు లేకుండా ప్రజలకు అందేలా కృషి చేస్తున్నాం.

పరిపాలనపైనా వైద్యుల దృష్టి

వైద్యులు, అధికారులు మండల స్థాయిలో వైద్య రంగానికి సంబంధించి పరిపాలనా విధులు బాధ్యతగా నిర్వర్తించాల్సి ఉంది. ఈ మేరకు వైద్య సిబ్బందికి ఆదేశాలు ఇచ్చాం. వారి పరిధిలో ఆరోగ్య సూచీలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపాం. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన వారికి వైద్యం అందించడంతో పాటు ఎక్కువ మంది ప్రజలకు ప్రజావైద్యం చేరువ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వైద్య వత్తితో పాటు పరిపాలన బాధ్యతలు సైతం బాధ్యతగా నిర్వర్తించడం ద్వారానే వైద్య సేవలు మెరుగుఅవుతాయి.

వైద్యవృత్తికే వన్నె తెచ్చిన బిసిరాయ్

సమాజంలో ఉన్న వృత్తులూ దేనికదే ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. వైద్య వృత్తి మాత్రం మిగతా వాటికి భిన్నంగా పవిత్రమైనదిగా చెప్పవచ్చు. ఎందుకంటే మరణపు చివరిటంచులదాకా వెళ్లిన వారి ప్రాణం నిలిపే శక్తి వైద్యునికే ఉంది. ఈ ప్రాణదాతల కోసం కేటాయించినదే 'డాక్టర్స్ డే. మన సంప్రదాయాలు, సంస్కృతుల్లో భాగంగా పండగలు ఎలా నిర్వహించుకుంటున్నామో అలాగే ప్రత్యేక దినోత్సవాలను జరుపుకోవాల్సిన అవసరం ఉంది. వీటిద్వారా గత స్మృతులను గుర్తు చేసుకుని దినోత్సవాల ప్రాధాన్యతను భావితరాలకు స్ఫూర్తిగా అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. మానవసేవే పరమావధిగా సాగే వైద్యవృత్తిలో ఎంతగా సేవానిరతి కలిగి ఉంటే అంతటి గొప్ప వైద్యునిగా గుర్తింపు లభిస్తుంది. అలాంటి వారు చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచి కీర్తి పొందుతారు. అలాంటి వ్యక్తే డాక్టర్ బిదన్ చంద్రరాయ్ (బిసిరాయ్). మన దేశంలో వైద్య రంగానికి ఎనలేని సేవలందించారు. వైద్య రంగానికే వన్నె తెచ్చారు. ఆయన జన్మదినం, మరణించిన రోజు ఒకే తేదీ కావడం గమనార్హం. అదే జులై ఒకటి.. ఆయన సేవలకు గుర్తుగా ఆ రోజున డాక్టర్స్‌డే నిర్వహించుకుంటున్నాం.

ప్రజాశక్తి-అనంతపురం

ప్రతి ఏటా జులై ఒకటో తేదీన డాక్టర్స్ డే నిర్వహించుకుంటున్నాం. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరంతర సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది. అనుక్షణం ఆరోగ్యాన్ని. శారీరక, మానసిక స్థైర్యాన్ని అందించే డాక్టర్‌కు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. ఆ ప్రాణదాతలు పోసే ఊపిరితో గుండెల నిండుగా కృతజ్ఞతలు నింపుకుని పదేపదే గుర్తుచేస్తూ ఉండేందుకు వారికోసం ప్రపంచమంతా ఒక రోజు కేటాయించింది. అదే ప్రపంచ డాక్టర్స్‌డే.

డాక్టర్స్‌డే చరిత్ర

జార్జియాలోని విండార్లో డాక్టర్ చార్లెస్ బి.తల్మండ్ గొప్ప వైద్యుడు. ఆయన రోగుల కోసం చేస్తున్న సేవను చూసి ఆయన భార్య బ్రౌన్‌తల్మండ్ ఆశ్చర్య పోయింది. డాక్టర్లు రోగుల కోసం తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి నిరంతరం వారు పడుతున్న తపన, చేస్తున్న సేవలకు గుర్తుగా వారి గౌరవార్థం సంవత్సరంలో ఒక రోజును కేటాయించింది. వారి సేవలను మననం చేసుకుంటూ కృతజ్ఞతగా శుభాకాంక్షలు చెప్పాలని భావించింది. విండార్లో 1933 మార్చి 30న తొలి డాక్టర్స్ డేను పాటించారు. ఆరోజున గ్రీటింగ్ కార్డులు పంపడం, అసువులు బాసిన డాక్టర్లకు పూలతో నివాళులర్పించటం ద్వారా తొలి డాక్టర్స్ డే నిర్వహించారు. యుఎస్‌లో 1958 మార్చి 30న డాక్టర్స్‌డే పాటిస్తూ ప్రతినిధుల సభ తీర్మానించింది.

మార్చి 30వ తేదీని నేషనల్ డాక్టర్స్‌డేగా పాటించాల్సిందిగా 1990 అక్టోబర్ 30న జార్జిబుష్ చట్టం చేశారు. మన దేశంలో భారత దేశంలో ప్రతి ఏటా జులై 1న నేషనల్ డాక్టర్స్‌డే పాటిస్తున్నాం. ప్రముఖ డాక్టర్ బిదన్‌చంద్ర రాయ్ గౌరవార్థం ఈ రోజును నిర్ణయించారు. ఈయన 1882 జులై 1న బీహార్‌లోని పాట్నా జిల్లాలో ఉన్న బకీంపూర్‌లో జన్మించారు. తండ్రి పేరు ప్రకాష్ చంద్ర. బిసి రాయ్ 14వ ఏటే తన తల్లిని కోల్పోయారు.

అవివాహితుడైన డాక్టర్ బిసి రాయ్ తన ఆస్తులతో పాట్నాలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు దానిని అంకితం చేశారు. 1909-11 మధ్య ఇంగ్లాండ్‌లో వైద్యవిద్య పూర్తిచేసుకుని 1911లో భారతదేశానికి వచ్చి కలకత్తాలోని మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. జాదవ్‌పూర్ టిబి హాస్పటల్. ఆర్‌జి. బార్ వెడికల్ కాలేజ్ , కమలా నెహ్రూ హాస్పటల్, విక్టోరియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పటల్ మొదలగు వైద్య, ఆరోగ్య సంబంధిత సంస్థలను నెలకొల్పి వాటిద్వారా అపారమైన సేవలం దించారు. 1926లో ప్రత్యేకంగా మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ పేరుతో వైద్యశాలను ఏర్పాటుచేసి మహిళల కోసం నర్సింగ్ శిక్షణా సంస్థను ఏర్పాటు చేశారు.

రాజకీయ రంగంలో డాక్టర్ బిసి రాయ్

1925లో రాజకీయ రంగప్రవేశం చేశారు. బారక్‌పూర్ అసెంబ్లీ నుంచి పోటీచేసి ప్రముఖుడైన "గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ బెంగాల్‌గా" పేరొందిన సురేంద్రనాథ్ బెనర్జీపై గెలుపొందారు. 1922-28 మధ్య కలకత్తా మెడికల్ జర్నల్‌కు సంపాదక బాధ్యతలు నిర్వర్తించారు. 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, కలకత్తా మేయర్‌గా, 1942లో కోల్‌కత్తా విశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్సలర్‌గానూ 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రెసిడెంట్‌గానూ ఎన్నికయ్యారు. విద్యావైద్య రంగాల్లో ఆయన సేవలకు గౌరవార్థం 1944లో డాక్టరేట్ పొందారు.

1948 జనవరి13వ తేదీన పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్య మంత్రిగా పదవి చేపట్టారు. 1961 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న వరించింది. భారత ప్రభుత్వం 1962లో జులై1వ తేదీన ఆయన గౌరవార్థం డాక్టర్స్‌డేగా నిర్వహించాలని ప్రకటించింది. 1976నుంచి వివిధ రంగాలలో సేవలందించిన వారికి డాక్టర్ బిసి రాయ్ పేరుమీద అవార్డులను ప్రదానం చేస్తున్నారు. నేటి వైద్యులకు, వైద్య విద్యార్థులకు డాక్టర్ బిసి.రాయ్ ఆదర్శ ప్రాయులు. ఆ మహానుభావుని ఆదర్శాలను నేటి వైద్యులు ఆచరించాలని కోరుకుంటున్నాం.

చిన్నారుల ఆరోగ్యమే 'హృదయ' ధ్యేయం

హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-అనంతపురం

పిల్లలకు సంబంధించిన అన్ని రకాల అత్యవసర వైద్య చికత్సలకు హృదయ చిరునామాగా నిలిచిందని ఆసుపత్రి ఎమ్‌డి డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ.. తమ ఆస్పత్రి చిన్నారుల ఆరోగ్య 'హృదయ' స్పందనగా నిలిచిందన్నారు. అన్ని రకాల ఆధునిక వైద్య సేవలను ఆసుపత్రిలో అందుబాటులో వుంచి నట్లు చెప్పారు. అత్యవసర కేసులకు పెద్ద పట్టణాల వరకు వెళ్లకుండా ఆధునిక సదుపాయాల ద్వారా అత్యవసర చికిత్సలను జిల్లా వాసులకు అందుబాటులో ఉంచామన్నారు. అత్యాధునిక వసతులతో ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో అధునాతనంగా నిర్మించిన ఐసియు, పిఐసియు, ఎన్ఐసియు, పీడియాట్రిక్ సర్జరీ, ఫుల్లీ ఎక్యుపుడ్ తదితర అధునాతన సౌకర్యాలతో పాటు 50 పడకలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నిరంతరం అనుభవం వున్న ముగ్గురు పీడియాట్రిక్ వైద్యులను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా తాము ఛాలెంజ్‌గా తీసుకుని చిన్నారులకు ప్రాణం పోసే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు.

డాక్టర్ శ్రీనివాసులు

హృదయ చిన్నపిల్లల ఆసుపత్రి

బ్యాంకు ఉద్యోగి అయిన వెంకటనారాయణ, భాగ్యలక్ష్మి తన తల్లిదండ్రులు అన్నారు. చదువు కోసం తన తల్లిదండ్రులు మంచి ప్రోత్సాహం అందించారన్నారు. కర్నూలు, కడప, తెలంగాణ పలు ప్రాంతాల్లో విద్యాభ్యాసం చేశానని చెప్పారు. బీజాపూర్‌లో ఎంబిబిఎస్, పూనెలో పీజీ, చెన్నై అపోలోలో డిఎన్‌బి చేసినట్లు తెలిపారు. తల్లి కోరిక మేరకు అనంతపురంలో 1997 ఫిబ్రవరి 17న ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిపారు. నాటి నుంచి నేటి వరకు అనేక క్లిష్టతరమైన కేసులను తీసుకుని మెరుగైన వైద్యం అందించినట్లు తెలిపారు. ప్రధాన నగరాలకు మెరుగైన వైద్య సేవల కోసం వెళ్లనవసరం లేకుండా అన్ని సౌకర్యాలను తమ ఆసుపత్రిలో కల్పించామని వెల్లడించారు. పాయిజన్, డెంగ్యూ, స్నేక్‌బైట్, విరేచనాలు తదితర అన్ని రకాల కష్టతరమైన వ్యాధులకు సైతం తాము మెరుగైన వైద్య సేవలను అందించామని తెలిపారు. 95 శాతం కేసులను తాము పరిష్కరిస్తున్నామని చెప్పారు. 17 సంవత్సరాలుగా జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆదరణ పొందామని తెలియజేశారు. ముఖ్యంగా గర్భిణులు గర్భధారణ సమయం నుంచి బిడ్డ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలను, వైద్యుల సూచనల మేరకు తీసుకోవాలన్నారు. పురిటి పిల్లలకు మొదట తల్లిపాలను తాగించటం శ్రేయస్కరమన్నారు. పుట్టిన పిల్లలను వారంపాటు అతి జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలో 24 గంటలపాటు అత్యవసర సేవలను అందుబాటులో ఉంచామన్నారు. ఆరోగ్యశ్రీతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వ ఎంప్లాయిూస్, టీచర్లు, పోలీస్‌శాఖ వారికి తమ ఆసుపత్రిలో రీయింబర్స్‌మెంట్ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు.



డా॥రోహిత్‌రెడ్డి

మెదడులో ట్యూమర్లకు సరికొత్త చికిత్స

డా॥రోహిత్‌రెడ్డి

ప్రజాశక్తి - అనంతపురం

అభివృద్ధి చెందిన శాస్త్ర పరిజ్ఞానం ఇప్పుడీ ట్యూమర్ల చికిత్సను చాల సులభతరం చేసింది ఈ చిక్తిసను స్టీరియోటాక్టీక్ రేడియో సర్జరీ (ఎస్‌ఆర్‌ఎస్) అంటారు.

సింగిల్ డోస్ విధానం

స్టేడియో టాక్టీక్ రేడియె సర్జరీ విధానంలో మూడు సెంటీమీటర్ల కంటే తక్కువ పరిమాణం కలిగి, ట్యూమర్లను సింగిల్ డోస్ ద్వారా గానీ, 1-5 డోసుల లోపు రేడియేషన్ ఇవ్వడం ద్వారా గానీ దాని పరిమాణాన్ని తగ్గిస్తారు. ఫలితంగా మెదడులోట్యూమర్ ఉండటం వల్ల కలిగే లక్షణాలు అంటే తల తిరగడం, చూపు మందగించడం, వాంతులు, కడుపులోవికారం ఉండటం, మూర్ఛ రావడంవంటివి తగ్గిపోతుంది. అయితే ఈ రకమైన చికిత్స క్యాన్సర్ కానటువంటి ట్యూమర్లకు మాత్రమే వాడతారు. ఇప్పుడు మెదడులో, వెన్నుముకలో ఏర్పడిన చిన్న చిన్న ట్యూమర్ల చికిత్సలో ఈ విధానం విజయవంతంగా పనిచేస్తోంది.

ఏయే ట్యూమర్లకు.?

కాస్టిక్ శ్వానోమా : ఇది చెవి నాడి దగ్గరవచ్చే ట్యూమర్.దీనికి చికిత్స చాల క్లిష్టమైన పని. ఈ భాగంలోని ట్యూమర్‌ను తొలగించడం చాలా కష్టం. దీనికి సర్జరీ ద్వారా అందించే చిక్సితవల్ల దుష్ప్రభావాలు కూడా ఎక్కువ.కానీ ఎస్‌ఆర్‌ఎస్ చికిత్స అందించినప్పుడు అందించవచ్చు అకాస్టిక్ శ్వానోమా పేషెంట్లకు మేలు చేకూర్చేదిగా చెప్పొచ్చు.

మెన్జోమాస్ : మెదడులో ఈ రకమైన టూమర్ల చాలా సాధారణం.

పిటూయిటరీ అడినోమాస్ : పిట్యూటరీ గ్రంధిదగ్గర ఏర్పడే ట్యూమర్లు

వాస్కులార్ సమస్యలు : రక్తనాళాల్లో ఏర్పడే సమస్యలకు కావరోనమాస్,ట్రైజమినల్ న్యూరాజ్జియా సమస్యలకు చికిత్సగా ఇది వరకు సర్జరీ చేసేవారు.ఈ చికిత్సలో 1-2 శాతం వరకూ ప్రాణహాని ఉండేది. ఇప్పుడు ఎస్‌ఆర్ ఎస్ ద్వారా పూర్తి సురక్షితంగా ట్రైజెమినల్ న్యూరాల్జియాకు చికిత్స అందించవచ్చు.

ఎపిలేప్సి (ఫిట్స్) : ఈ సమస్యలో కూడా ఎస్ ఆర్‌ఎస్ చికిత్స ద్వారా చాల ప్రభావంతమైన ఫలితాలను రాబట్టవచ్చు.

ప్రయోజనాలు

ఇంతకుముందు మెదడులో ట్యూమర్ ఉంది తెలియగానే చికిత్స చేయించుకోవడానికిచాలా భయపడేవారు. ఎందుకంటే దీనకి అందుబాటులో ఉన్న చికిత్స కేవలం సర్జరీ మాత్రమే ఇది ఎంతవరకు విజయవంతం అవుందనేది చెప్పలేంగానీ, ఇప్పుడు స్టీరియోటాక్టిక్ రేడియె సర్జరీ అనంతరం ఎలాంటి దుష్ప్రభావాలూ లేక పోతే 4 నుంచి 5 గంటల్లోపూ ఇంటికి వెళ్లిపోవచ్చు ఇది జౌట్ పేషెంట్ ప్రాసిజర్ మాత్రమే. అందువల్ల చాల సమయం కలిసి వస్తుంది. అంతేకాదు ఎలాంటి రక్తస్రావమూ ఉండదు. తలమీద జుట్టు తొలగించాల్సిన అవసరం కూడా ఉండదు. ట్యూమర్ పరిమాణాన్ని బట్టి 1 నుంచి 4 సిట్టింగుల్లో చికిత్స పూర్తవుతుంది. మామూలు సర్జరీతో రిస్క్ ఉంటుంది. వీటన్నింటితో పోల్చినప్పుడు దీనికయ్యేఖర్చు ఎక్కువేమికాదు.

Varsha
Call: 7989680818

LS
DESIGNER STUDIO
In Touch with Fashion

- Maggam Works
- Pattern Blouses
- Frocks
- Lehangas
- Kids Frocks
- Kurtis

LS Designer Studio

Branch -1: Shop No -13
Raghuveera Towers, 1st Floor,
Subhash Road, Anantapuramu

Branch -2 : CDR Complex
Opp: OLA Bikes Showroom
KLD Road, Anantapuramu

డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

24/7 Emergency Services

శ్రీనివాస చిన్నపిల్లల ఆసుపత్రి

శ్రీకంఠం సర్కిల్, గంగ-గౌరి సినీ కాంప్లెక్స్ దగ్గర,
అనంతపురము-515001, ఫోన్ : 08554 - 274471.

ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి తమ కోరికలను,
సంతోషాలను పణంగా పెట్టి డాక్టరు కావడమే
ధ్యేయంగా పెట్టుకొని చదివి డాక్టర్ వృత్తి పూల
బాట కాదని తెలుసుకొని విమర్శలను
ఎదుర్కొంటూ అనునిత్యం రోగి సేవలో
ఉండే నా తోటి వైద్యులకు...
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు....

డా॥ పి.శ్రీకాంత్ రెడ్డి
పుట్టిన పిల్లలు మరియు
చిన్న పిల్లల వైద్య నిపుణులు

డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

ప్రజాసేవే పరమావధిగా పేద ప్రజలకు మెరుగైన వైద్యంను అందిస్తూ...
సమాజంలో వైద్య వృత్తికే వన్నె తెచ్చిన ఎందరో మహనీయులకు
"డాక్టర్స్ డే శుభాకాంక్షలు"

డా॥.జి.విల్సన్
ఎంబిబిఎస్, ఎల్ఎల్‌బి.
ఉమ్మడి జిల్లా ప్రైవేట్ ల్యాబ్ ఓనర్స్ మరియు
టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు
నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫోరం
రాయలసీమ జనరల్ సెక్రెటరీ.
విజిఎస్ మహావీర్ డయాగ్నస్టిక్ సెంటర్ ఎం.డి.
అనంతపురం

శ్రీ శివసాయి హాస్పిటల్

SRI SIVA SAI HOSPITAL

డో.నెం.11-531, జీసస్‌నగర్ మెయిన్ రోడ్, ఓబుళదేవర నగర్, అనంతపురం, ఫోన్:08554-469821, సెల్:7842233553

- అపార అనుభవం గల వైద్యుల పర్యవేక్షణలో నడుపబడుతున్న వైద్య సంస్థ.
- సామాన్యులకు తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించబడును.

విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ ఊపిరితిత్తులు గ్యాస్ట్రిక్, నరాలు, అల్సర్, ఎముకలు, కిడ్నీ, షుగర్, బి.పి., థైరాయిడ్, చర్మ సమస్యలు, అన్ని రకాల స్త్రీల అనారోగ్య సమస్యలకు చికిత్స అందించబడును.

డా॥ సుంకు గౌరీ శంకర్ B.A.M.S.
డా॥ కె.షాలేమ్ రాజ్, M.S., General Surgery
డా॥ ఆర్.శ్వేత M.S., (OBG)

ఒక్క నిమిషము ఆలోచించండి! ఉన్నతమైన వైద్య ప్రమాణాలు - చెక్కుచెదరని విశేష అనుభవము

స్నేహలత హాస్పిటల్

గంగ, గౌరి సినీ కాంప్లెక్స్ ఎదురుగా, అనంతపురము. ఫోన్ : 08554 - 277077, సెల్ : +91 8886 108 108.

అంతర్జాతీయ సుప్రసిద్ధ NOVA IVI ఫెర్టిలిటీ వారి వైద్య సేవలు
(టెస్ట్‌ట్యూబ్‌బేబి) ఇక మన స్నేహలత హాస్పిటల్ ద్వారా పొందవచ్చును.



స్నేహలత హాస్పిటల్ నందు అత్యాధునిక పరిజ్ఞానంతో అత్యద్భుతమైన నైపుణ్యం గల డాక్టర్లచే మోకాలు & తుంటి మార్పిడి వైద్యసేవలు అందరికి అందుబాటులో అతి తక్కువ ఖర్చుతో చేయడం మా ప్రత్యేకత...

మా ప్రత్యేకతలు :

- ఫెర్టిలిటీ విభాగము
- స్త్రీ మరియు ప్రసూతి విభాగము
- పుట్టిన మరియు చిన్నపిల్లల విభాగము
- ఎముకల మరియు కీళ్ళ విభాగము
- ప్లాస్టిక్ మరియు రీ కన్‌స్ట్రక్టివ్ విభాగము
- జనరల్ మెడిసిన్ విభాగము
- జనరల్ సర్జరీ విభాగము
- దంత వైద్య విభాగము
- యూరాలజీ విభాగము
- నెఫ్రాలజీ మరియు డయాలసిస్ విభాగము
- న్యూరో సర్జరీ విభాగము
- ఫిజియోథెరపీ విభాగము

అందుబాటులో ఉన్న సేవలు : YSR Arogyasri ఆరోగ్య భద్రత EHS (గవర్నమెంటు ఉద్యోగులకు) హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ దారులకు క్యాష్‌లెస్ వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉన్న
MICU, SICU, NICU, PICU,Lab మరియు అంబులెన్స్

శ్రీ గాయత్రి హాస్పిటల్

#12/2/833, Sai Nagar, Ananthapuramu
Ph:08554-231188, 9642211796

డా॥ బి.అజయ్ కుమార్ M.B.B.S., DNB General Medicine
కన్సల్టెంట్: జనరల్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్, కార్డియాలజిస్ట్
బి.పి. షుగర్, గుండె, విషజ్వరములకు, పాముకాటు, పాయిజన్, పక్షవాతము,
ఊపిరితిత్తులకు మొ॥కేసులకు ప్రత్యేక వైద్య నిపుణులు

డా॥ కె.వి.మధుసూధన్ M.B.B.S., MS General Surgeon
జనరల్ సర్జరీ ల్యాప్రోస్కోపిక్ సర్జరీల ప్రత్యేక వైద్య నిపుణులు

డా॥ టి.రామాంజినేయులు M.B.B.S., MS General (Orther)
విరిగిన ఎముకలకు, హిప్ రిప్లేస్‌మెంట్, షోల్డర్ ఫ్యాక్చర్, ఐ.టి.ఫ్యాక్చర్, బోన్
గ్రాఫ్టింగ్ ప్రత్యేక వైద్య నిపుణులు
(Specialist in : Legament and Tendon Repair)

ఎన్.టి.ఆర్. ఆరోగ్య శ్రీ వైద్య సేవలు

- జనరల్ సర్జరి
- జనరల్ మెడిసన్
- ఆర్థో
- యూరాలజి
- గైనకాలజీ మొదలైన కేసులకు ఆరోగ్య శ్రీ సదుపాయం కలదు.

24/7 EMERGENCY SERVICES

RIDHI
HEART, SKIN & MIND CARE
Keeps you well in and out

డా॥ యం. వంశీకృష్ణ
M.D., D.M. (Cardiology)
కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్

డా॥ ఎ.పవిత్ర
M.B.B.S. DDVL
కన్సల్టెంట్ డర్మటాలజిస్ట్ & కాస్మొటాలజిస్ట్

డా॥సురేఖ
M.B.B.S. DPM
మానసిక వైద్య నిపుణురాలు



అన్ని రకాల గుండె సంబంధిత,
చర్మ సంబంధిత,
మానసిక రుగ్మతలకు
రిధి హార్ట్, స్కిన్, మైండ్ కేర్
సెంటర్‌ను సంప్రదించగలరు

FOR APPOINTMENT: 9151515632, 9705615615
D/NO: 12-3-310, SAINAGAR 7TH CROSS, ANANTAPUR.

21 సంవత్సరాలుగా జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న వైద్యసంస్థ...

K.K. NURSING HOME
SUPER SPECIALITY & ICU

Raju Road, Kamala Nagar, ANANTHAPURAMU - 515 001.
Cell : 08554 -222133, 9908363096

Services Available

- 24 x7 ICU With Ventilator & Dialysis Support
- General & Laproscopic Surgery
- General Medicine
- Urology
- Neuro Surgery
- Neuro Physician
- Nephrology
- Ortho Surgery
- Plastic Surgery
- Paediatric Sugery
- Dental & Maxilry Sugery
- ENT
- Gastro Enterology
- Cardiology
- Gynecology & Obstetrics

డా॥ K. కొండయ్య, (M.S.)
జనరల్ సర్జన్, అనంతపురం.

సెర్వైకల్ క్యాన్సర్‌పై అశ్రద్ధ తగదు

మహిళలల్లో ముందుజాగ్రత్త అవసరం



ప్రపంచంలో మరెక్కడా లేనివిధంగా మనదేశంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సెర్వైకల్ క్యాన్సర్)తో మరణించే మహిళలు అత్యధికంగా ఉంటున్నారు. టీకా ద్వారా ముందుగానే నిరోధించే అవకాశం ఉన్న తొలి క్యాన్సర్ రకం కూడా ఇదే. దీని నివారణకు రెండు టీకాలు ఉన్నాయి. అయినా దేశంలో ఏటా లక్షా 40 వేల మంది మహిళలకు ఇది సోకుతోందని, ఇందులో 76 వేల మంది వ్యాధితో పోరాడి మరణిస్తున్నారని 'సెర్వైకల్ క్యాన్సర్ ప్రీ కొలియేషన్' గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పూర్తిగా నిరోధించలేనప్పటికీ, అవగాహన పెంపొందించుకోవడం ద్వారా దీనివ్ల కలిగే నష్టాన్ని బాగా తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు.

గర్భాశయాన్ని, జననాంగాన్ని కలిపే సెర్విక్స్ (గర్భాశయ ముఖద్వారం) కణజాలంలో చోటు చేసుకునే క్యాన్సర్‌ను సెరైకల్ క్యాన్సర్ అంటారు. ఇది చాలా నెమ్మదిగా వృద్ధి చెందుతుంది. ఎలాంటి లక్షణాలూ కనిపించపోవచ్చు. క్రమంతప్పని పాప్ టెస్టుల (గెర్విక్స్ నుంచి కణజాలాన్ని సేకరించి మైక్రోస్కోప్ కింద పరీక్షించడం) ద్వారా దీన్ని గుర్తించవచ్చు. హ్యూమన్ పాపిలోనూ వైరస్ (హెచ్‌పివి) ఇన్‌పెక్షన్ దీనికి ప్రధాన కారణం.

గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్‌కు సంబంధించి మొదట్లో ఎలాంటి లక్షణాలూ కనిపించవు. కానీ జననాంగం నుంచి అసాధారణ బ్లీడింగ్ వంటి అత్యంత సాధారణ లక్షణాలు కనపడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో క్యాన్సర్ బాగా మదిరిపోయే వరకు బ్లీడింగ్ లాంటివి ఉండవచ్చు. కలయిక అనంతరం, శుభ్రం చేసుకునేటప్పుడు, పెల్విక్ ఎగ్జామ్‌లో సాధారణ రుతుచక్రంలో కనిపించే మాదిగిగా బ్లీడింగ్ కనిపిస్తుంది. పీరియడ్స్ ఎక్కువ రోజులు కొనసాగుతాయి. గతంలోకన్నా పరిస్థితి బాధగా ఉంటుంది. ఈ హెచ్‌పివిట్రాన్స్ మిషన్‌కు ప్రధాన కారణం, లైంగిక సంపర్కం కారణంగా వ్యాప్తి చెందే వైరస్ సాధారణంగా మహిళలు హెచ్‌పివి ఇన్‌ఫెక్షన్‌ను ఎదుర్కొనే శక్తిని కలిగి ఉంటారు. కాని కొన్ని సందర్భల్లో ఈ వైరస్ క్యాన్సర్‌కు దారితీస్తుంది. పొగతాగే మహిళలకు, ఎక్కువ మంది పిల్లలు ఉన్న స్త్రీలకు, దీర్ఘకాలంపాటు కుటుంబ నియంత్రణ మాత్రలు ఉపయోగించేవారికి, హెచ్‌ఐవి ఇన్‌పెక్షన్ ఉన్నవారికి సర్జికల్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. ఈ వ్యాధి కొంత మంది మహిళలకు మాత్రమే ఎందుకు వస్తుంది? ఇతరులకెందుకు రాదు? అనే విషయాన్ని వైద్యులు కూడా స్పష్టంగా చెప్పలేకపోతున్నాడు. నిర్ధిష్ట సమస్యలున్న మహిళలు మిగతావారి కన్నా ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడే అవకాశాలున్నాయి. హెచ్‌పివి అనే వైరస్‌తో వచ్చే ఇన్‌ఫెక్షన్ దాదాపు అన్ని రకాల సెర్వైకల్ క్యాన్సర్లకూ ప్రధాన కారణమని అధ్యయనాల్లో వెల్లడైంది. పలువురు వయోజనులు తమ జీవితంలో ఏదోఒక దశలో హెచ్‌పివి ఇన్‌ఫెక్షన్‌కు గురవుతూనే ఉన్నా చాలా ఇన్‌ఫెక్షన్‌లు తమకు తాముగానే వాడి తగ్గించుకోగలుతారు. ఆ విధంగా తొలగిపోని హెచ్‌పివి ఇన్‌ఫెక్షన్ కొంతమంది మహిళల్లో సైర్వైకల్ క్యాన్సర్‌కు కారణమవుతుంది.

నిర్ధారణ పరీక్షలు

సెర్విక్స్ నుంచి డాక్టర్‌గానీ, నర్సుగానీ పాస్ టెస్టుకోసం నమూనా కణాన్ని సేకరిస్తారు. ఈ నమూనాలో సర్వైకల్ క్యాన్సర్ కణాలు అసాధారణ కణాల ఉనికి కోసం ల్యాబ్‌లో పరీక్షిస్తారు. సకాలంలో చికిత్స అందకపోతే ఈ కణాలు తర్వాతి కాలంలో క్యాన్సర్‌గా మారుతాయి.

సెర్వైకల్ ఎగ్జామ్ : సెర్విక్స్‌ను చూసేందుకు డాక్టర్ కలోస్కోప్ వినియోగిస్తారు. ఇందులో ప్రకాశవంతమైన కాంతిని అందించే లైట్‌తో కూడిన మాగ్నిఫైయింగ్ లెన్స్ ఉంటాయి. దీంతో కణజాలాన్ని సులభంగా చూడవచ్చు.

టిష్యూ శాంపిల్ : క్యాన్సర్ కణాలకోసం టిష్యూను తొలగించి చూడటాన్ని బయప్సి అంటారు. దీనికి తొలిదశలో చికిత్స సాధారణంగా సర్జరీ (టోకల్ ఎగ్జిషన్‌తో సహా) వ్యాధి ముదిరినదశలో కియోథెరపీ గానీ, రేడియెథెరపీ గాని అయి ఉంటుంది. ఇది సర్జరీ, రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ లేదా వాటి సమ్మెకరంగా ఉంటుంది. చికిత్స ఎంపిక అవకాశం. ట్యూమర్ పరిమాణంపై, క్యాన్సర్ విస్తరణ గర్భధారణ వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది.

నివారణ ఇలా : క్రమం తప్పకుండా పాస్‌టెస్టు స్క్రీనింగ్ చేయించుకోవాలి. హెచ్‌పివి టీకా తీసుకోవాలి. పొగతాగే అలవాటుంటే మానేయాలి. లైంగిక భాగస్వాములు ఎక్కువమంది ఉండకుండా చూసుకోవాలి. ఇతరులతో లైంగిక చర్యలో పాల్గొన్నప్పుడు కండోమ్ ఉపయోగించాలి. ఎస్‌టిఐ (లైంగికంగా సంక్రమించే ఇన్‌పెక్షన్లు) లక్షణాలు ఉన్నవారితో సన్నిహిత లైగింక సంబంధాలకు దూరంగా ఉండాలి.

మరికొన్ని అవకాశాలు: పొగతాగడం మరీ ముఖ్యంగా హెచ్‌పివి ఇన్‌ఫెక్షన్‌కు గురైన మహిళల్లో సెరైకల్ క్యాన్సర్ అవకాశాన్ని పెంచుతుంది. దీర్ఘకాలికంగా గర్భనిరోధక మాత్రలు వాడుతున్నవారిలో సెర్వైకల్ క్యాన్సర్ వచ్చే అవకాశం అధికంగా ఉంటుంది. ఈ మాత్రలు వాడుతున్న కాలంలో ముప్పు అధికంగా ఉన్నప్పటికీ, అవి వాడటం మానేసిన తర్వాత తగ్గుతూ వస్తుందని అధ్యయనాల్లో తేలింది. హెచ్‌పివి అరక్షిత లైంగిక సంపర్కం ద్వారా విస్తరిస్తుంది. కండోమ్ ఉపయోగించడం ఈ ఇన్‌ఫెక్షన్ వృద్ధి చెందే అవకాశాన్ని తగ్గిస్తుంది. హెచ్‌పివి సాధారణంగా, జననాంగం ప్రాంతంలో చర్మంతో స్పర్శలాంటి సంబంధం ఏర్పర్చుకున్నప్పుడు వ్యాపిస్తుంది. సురక్షిత విధానాలు పాటించినంత మాత్రానే దాన్ని నిరోధించడం కష్టం. సెరైకల్ క్యాన్సర్ కొన్ని కుటుంబాల్లో వంశపారంపర్యంగా వస్తుంటుంది. ఒక ఇంట్లో తల్లికి గానీ, సోదరికి గానీ సరైకల్ క్యాన్సర్ ఉంటే ఆ కుంటుంబంలో మిగతా మహిళలకు వచ్చే అవకాశం మూడు రెట్లు ఉంటుంది. క్రమం తప్పకుండా సెర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవడం ద్వారా మహిళలు సెర్వైకల్ క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చు. అసాధారణ సర్వైకల్ కణాల మార్పును సత్వరమే గుర్తించగలిగితే అలా మార్పు చెందిన కణాలు క్యాన్సర్ కణాలుగా మారకముందే వాటిన తొలగించడం, హతమార్చడం ద్వారా క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు.

సెర్వైకల్ క్యాన్సర్ మరణాలలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ వ్యాధితో మరణిస్తున్న మహిళల్లో 28 శాతం మంది చైనా, బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఇండోనేషియా, థార్‌లాండ్, భారతదేశాలకు చెందిన వారే. ఈ నివేదిక ప్రకారం ఏటా లక్షల కొత్తకేసులు నమోదవుతున్నాయి. పూర్తిగా నిరోధించగలిగిన ఈ వ్యాధి దిగువ, మధ్య తరగతి ఆదాయ మహిళలకు సంబంధించి రెండో అతిపెద్ద క్యాన్సర్ కిల్లర్‌గా మారింది. జీవితంలో కీలకదశలో వీరు మరణిస్తున్నారు. కాబట్టి మహిళలు క్యాన్సర్ నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల దానిని నివారించవచ్చు

డాక్టర్ కెబి.సత్యనారాయణ,
క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు

గోల్డెన్ అవర్‌ను నిర్లక్ష్యం చేయకూడదు...

ప్రముఖ న్యూరో సర్జన్ డా.బాస్కర్ బాబు

ప్రజాశక్తి అనంతపురం

మనిషి జీవితం ఎంతో గొప్పది. అలాంటి జీవితాన్ని పలు రకాల నిర్లక్ష్యం కారణంగా నిర్థాక్షినీయంగా బ్రెయిన్ డెడ్ తో తనువు చాలిస్తున్నారు. ప్రమాదవశాత్తు తలకు గాయమైన సమయంలో అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యంతో ఆశ్రద్ధ చేయటం వల్ల ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రమాద వశాత్తు తలకు గాయమైన సమయంలో మొదటి గంట ఎంతో కీలకమైనది. ఆ సమయంలో దగ్గరలో ఉన్న సంబంధిత వైద్యులను మాత్రమే కలవటం ఉత్తమం. ఎలాంటి పరిస్థితులలో ఉన్నా దగ్గరలోని ట్రామా కేర్ సెంటర్‌లను ఆశ్రయించాలి. ప్రధానంగా ప్రస్తుతం 20 నుంచి 35 సంవత్సరాల వయస్కులు ఎక్కువ మంది బ్రెయిన్ ఆక్సిడెంట్‌తో మరణిస్తున్నారు. బ్రెయిన్ డెడ్‌కు ప్రధానంగా అతి వేగంగా వాహనాలను నడపటం, మద్యం తాగి వాహనాలను నడపటం, ప్రమాదవశాత్తు కింద పడడం, పలు కారణాలతో కింద పడిన సమయంలో తలకు గాయం అవ్వటం ద్వారా బ్రెయిన్ అపాయంలో పడుతుంది. ఆ సమయంలో జరిగే ప్రమాదం బ్రెయిన్ స్ట్రోక్, డెడ్‌కు కారణాలుగా నిలుస్తున్నాయి. సరైన సమయంలో సంబంధిత వైద్యులను కలవటం కీలకమైన అంశం. ఆ గంట సమయంలో తీసుకునే నిర్ణయం ప్రధానమైనది. కొన్ని సందర్భాలలో శస్త్ర చికిత్స అవసరం లేకుండా నయం చేసుకునే అవకాశం వుంటుంది. బ్రెయిన్‌కు గాయమైన సమయంలో నిపుణులైన వైద్యులను కలివటం వల్ల బిపి ఆక్సిజన్, పల్స్ లెవల్స్ పరిశీలించి స్కాన్ ద్వారా వ్యాధి నిర్ధారణ చేసుకుని అనంతరం శస్త్ర చికిత్సఆవశ్యకతను గుర్తించుతారు. ఇదే సమయంలో వెన్నెముక సమస్యలు తలెత్తితే తగిన చికిత్స చేసుకోవాలి. ప్రమాద సమయంలో జరిగే పరిణామాల కారణంగా నరాలపై ఒత్తిడి పడి పలు సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ప్రమాద సమయంలో సంబంధిత వైద్యులను కాకుండా ఇతరులను కలవటం వల్ల మెడికల్ క్రమపద్ధతి మారుతుంది. స్టరాయిడ్స్ వంటి మందులు వాడటం సరైంది కాదు. సరైన సమయంలో తీసుకునే నిర్ణయంతో వందశాతం రికవరి అవకాశాలు వున్నాయి.

డాక్టర్ బాస్కర్‌బాబు,
న్యూరో సర్జన్, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి.అనంతపురం.

హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్టు ఒకటేనా...

ప్రజాశక్తి-అనంతపురం

హార్ట్ ఎటాక్ అంటే ఏమిటి?

సాధారణంగా ధమనిలో రక్తం గడ్డకట్టడం లేదా ఫలకం ఏర్పడడం ద్వారా గుండెకు రక్త ప్రసరణ నిరోధించబడినప్పుడు గుండెపోటు సంభవిస్తుంది. గుండె కండరానికి ప్రాణవాయువు అవసరం. కాబట్టి రక్త ప్రవాహం నిరోధించబడినప్పుడు కండరాలు సంకోచించడం ప్రారంభిస్తాయి. వ్యక్తి ఛాతీలో ఒత్తిడిని అనుభవించడం ప్రారంభిస్తాడు లేదా గుండెపోటుకు చాలా వారాల ముందు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అలసటను అనుభవించవచ్చు.

గుండెపోటు హెచ్చరిక సంకేతాలు?

మీరు గుండెపోటుకు సంబంధించిన ఈ హెచ్చరిక సంకేతాలను అనుభవిస్తే సహాయం కోసం వేచి ఉండకండి. కొన్ని గుండెపోటు ఆకస్మికంగా, తీవ్రంగా ఉంటుంది. కానీ చాలా వరకు తేలికపాటి నొప్పి లేదా అసౌకర్యంతో నెమ్మదిగా ప్రారంభమవుతుంది. మీరు ఈ కింది విషయాలను అనుభవిస్తే మీ శరీరంపై శ్రద్ధ వహించండి

చాలా గుండెపోటు ఛాతీ మధ్యలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. అంతేగాకుండా అసౌకర్య ఒత్తిడి, పిండటం, నిండుగా లేదా నొప్పిగా అనిపిస్తుంది. ఒకటి లేదా రెండు చేతులు, వెనుక, మెడ, దవడ లేదా కడుపులో నొప్పి లేదా అసౌకర్యం వంటి ఎగువ శరీరం ఇతర ప్రాంతాలో అసౌకర్యం. డిస్నియా ఛాతీలో అసౌకర్యంతో కూడి ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు. ఇతర సాధ్యమయ్యే సంకేతాలలో చల్లని చెమట, వికారం లేదా కాంతిహీనత



కార్డియాక్ అరెస్టు అంటే ఏమిటి?

కార్డియాక్ అరెస్ట్ అనేది అత్యంత సాధారణ గుండె పరిస్థితులలో ఒకటి, ఇది తక్షణమే చికిత్స చేయకపోతే ప్రాణాంతకమవుతుంది. ఇలాంటప్పుడు హఠాత్తుగా గుండె కొట్టుకోవడం ఆగిపోతుంది. మన హదయ స్పందన విద్యుత్ ప్రేరణల ద్వారా నియంత్రించబడుతుంది. కాబట్టి ఈ ప్రేరణలు లయను మార్చినప్పుడు, గుండె లయ సక్రమంగా మారవచ్చు. ఇది అరిథ్మియాకు దారితీస్తుంది. గుండె ఆగిపోయినప్పుడు, అది ప్రాణాపాయానికి దారితీస్తుంది.



కార్డియాక్ అరెస్ట్.. హెచ్చరిక సంకేతాలు

చాలా మందికి, ఎటువంటి హెచ్చరిక సంకేతాలు లేకుండా గుండె ఆగిపోవడం జరుగుతుంది. అయితే, కొంతమందికి గుండె ఆగిపోయే ముందు హెచ్చరిక సంకేతాలు ఉంటాయి.

వీటిలో ఇవి ఉండవచ్చు : ఛాతీ నొప్పి, మెక్కము, దడ దడ, మూర్ఛ, ఊపిరి ఇప్పటికే గుండె ఆగిపోయిన వ్యక్తి ఇలా ఉంటారు : అపస్మారకంగా, స్పందించడం లేదు, శ్వాస తీసుకోవడం లేదు.

హార్ట్ ఎటాక్ మరియు కార్డియాక్ అరెస్ట్ మధ్య సంబంధం ఉందా?

ఈ రెండు విభిన్న గుండె జబ్బులకు సంబంధించినవి. గుండెపోటు తర్వాత లేదా కోలుకునే దశలో ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ సంభవించే అవకాశం ఉంది. అలాగే, గుండెపోటులు ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ ప్రమాదాన్ని పెంచుతాయి. చాలా గుండెపోటులు ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌కు దారితీయవు. కానీ ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌లో, మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ ఒక సాధారణ కారణం. ఇతర గుండె పరిస్థితులు కూడా గుండె లయను దెబ్బతీస్తాయి మరియు ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌కు దారితీస్తాయి. వీటిలో గుండె కండరాల గట్టిపడటం (కార్డియోమయోపతి), గుండె వైఫల్యం, అరిథ్మియా, ముఖ్యంగా వెంట్రిక్యులర్ ఫిబ్రిలేషన్ మరియు లాంగ్ క్యూటి సింట్రోమ్ ఉన్నాయి. ఇప్పుడు, ఏది మరియు ఒకదాని నుండి మరొకటి వేరు చేయగలదో మనం చూశాం. పైన పేర్కొన్న ఏవైనా పరిస్థితులకు దారితీసే లక్షణం మీకు ఉందని మీరు భావిస్తే, మీరు మొదట మీ వైద్యుడిని చూడాలి. ఆరోగ్యకరమైన హదయాన్ని కలిగి ఉండటం అంటే సంతోషంగా, చురుకైన జీవితాన్ని గడపడం.

ఆహార అలవాట్లే కిడ్నీలో రాళ్లకు కారణం..

జాగ్రత్తలు వహించకుంటే ప్రమాదమే..

డాక్టర్ జి.చంద్రమోహన్
శ్రేయ హాస్పిటల్, అనంతపురం

ప్రజాశక్తి-అనంతపురం

మారుతున్న ఆహార అలవాట్లు, వేడి వాతావరణ పరిస్థితుల వల్ల ఈ మధ్యకాలంలో తరచూ కిడ్నీలో రాళ్ల చూస్తున్నాం. స్త్రీ, పురుషులు, చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరిలో కిడ్నీలో రాళ్ల తాయారవుతున్నాయి. రాళ్ల చిన్నగా ఉన్నప్పుడు పెద్ద సమస్య లేకపోయినా.. పెద్దవైతే తీవ్రమైన నొప్పి, వాంతులు, జ్వరం, మూత్రంలో మంట, రక్తం కారటం, చివరగా కిడ్నీ ఫెయిల్యూర్‌కి దారి తీయొచ్చు. కాబట్టి మూత్ర వ్యవస్థలో రాళ్ల ఎక్కడ ఉన్నా సరైన చికిత్స పొందడం తప్పనిసరి. చిన్న రాళ్లను మందులతో కరిగించవచ్చు. పెద్ద వాటికీ ఆపరేషన్ అవసరం అవుతుం ది. ఒకప్పుడు కిడ్నీలో రాళ్లకు ఆపరేషన్ అంటే పొట్ట నుంచి వీపు వరకూ పెద్దగా కోత పెట్టి రాళ్ల తీసేవారు. దానివల్ల గాయం పెద్దగా ఉండి కోలుకోవడానికి చాలా రోజులు పట్టేది. నేడు శస్త్రచికిత్సలో సాధారణంగా చిన్న లేదా ఎలాంటి కోతలు లేకుండా తక్కువ నొప్పి, తక్కువ ఆపరేషన్ టైమ్‌లో చేయడానికి అవకాశం ఉంది. ప్రధానంగా ఈ 4 రకాల నాన్-ఇన్వాసివ్ విధానాలు, శస్త్రచికిత్సలు ఉన్నాయి. ఇవి రాయి సైజు, మూత్ర వ్యవస్థలో ఉన్న చోటు ను బట్టి, పేషెంట్ శారీరిక స్థాయిని బట్టి అందుబాటు లోఉన్న ఎక్విప్మెంట్‌ని బట్టి నిర్ణయింపబ డతాయి. క్లుప్తంగా వీటిని ఎండోస్కోపిక్, లాపరోస్కోపిక్ ఆపరేషన్స్ అని అంటారు. వీటిలో ఎండో స్కోపిక్ సర్జరీ చాలా ఎక్కువగా జరుగుతాయి. మూత్రనాళం ద్వారా సన్నటి కెమెరా పంపించి రాళ్లను పొడిచేసి తీసివేస్తారు. ఇలాంటి ఆపరేషన్‌లు చేయడానికి లేజర్ శక్తి చాలా ఉపయోగపడుతుంది. మోడరన్ మెడిసిన్‌లో లేజర్‌లు చాలా విరివిగా విజయవంతంగా ఉపయోగిస్తున్నారు. ఉదాహరణకు కంటి జబ్బులకు వాడే Nd Yag Laser, చర్మవ్యాధులకు వాడే d¾ CO2 laser చాలా సమర్థవంతంగా పనిచేస్తున్నాయి అలాగే కిడ్నీలో కూడా Holmium laser, iode laser eT]jáTT thullium lasers లేజర్లు వాడతారు ఈ lasers సహాయంతో కిడ్నీలో రాళ్లకు మరియు క్యాన్సర్లకు కూడా ఆపరేషన్ చేయవచ్చు. ముఖ్యంగా కిడ్నీలో రాళ్ళకి ఈ ఈ లేజర్స్ తో ఆపరేషన్ చేయడం అనేది చాలా ఉపయుక్తంగా ఉంది. కిడ్నీలో రాళ్లెం చేసేది లేజర్ ఆపరేషన్లను ఆర్ఐఆర్ఎస్ అంటారు. ఈ విధానంలో ప్రసన్నటి కెమెరాని కిడ్నీలోకి పంపించి కిడ్నీలో ఉన్న రాయిని ఒక పెద్ద మానిటర్ లో రాయిని చూస్తూ సన్నటి వైరు లాంటి లేజర్ ఫైబర్‌ను పంపించి లేజర్ను ఫైర్ చేసి రాయిని డస్టింగ్ చేసి పొడి చేస్తారు కొంత పెద్దగా ఉన్న ముక్కలని ఇండస్కోపి బాస్కెట్ ద్వారా బయటకు తీయవచ్చు. ఈ విధానంలో చాలా ఉపయోగాలు ఉన్నాయి. శరీరం మీద కుట్టు కోత లేదు కాబట్టి నొప్పి చాలా తక్కువగా ఉంటుంది. రక్తస్రావం కూడా చాలా తక్కువ ఆపరేషన్ చేసిన 24 గంటల్లోనే డిశ్చార్జి అయ్యి ఇంటికి వెళ్లిపోవచ్చు. త్వరగా తమ తమ పనులను చేసుకొనవచ్చును. కిడ్నీలో ఉన్న స్టోన్‌లు ఎంత గట్టిగా ఉన్నా ఏ మూలనున్న లేజర్ లేజర్ ఎనర్జీ ద్వారా పొడి చేయవచ్చు. తరచుగా కిడ్నీలో స్టోన్స్ తయారయ్యే వాళ్లకు ఈ ఆపరేషన్ మళ్లీ మళ్లీ చేసినా కూడా ఎటువంటి గాయం ఉండదు. లేజర్ ద్వారా కిడ్నీలో రాళ్ళకు చేసే ఈ చికిత్స ద్వారా సక్సెస్ రేట్ 96 శాతం దాకా ఉంది కావున లేజర్ ద్వారా కిడ్నీలో రాళ్లకు వచ్చి ఇప్పిస్తా ప్రతి ఒక్కరికి సిఫార్సు చేయవచ్చు. అయితే ఈ లేజర్ చికిత్స అనేది కొంత ఖరీదైనది చిన్న చిన్న పట్టణాల్లో ఇంకా అందుబాటులోకి రాలేదు. ఇంకా స్టోన్ సైజు చాలా పెద్దగా ఉన్నప్పుడు ఉదాహరణకి 2 సెంటీమీటర్ల కంటే పెద్దగా ఉన్నప్పుడు ఈ లేజర్ ఆపరేషన్లు రెండు స్టేజులుగా చేయాల్సి ఉంటుంది. లేజర్ ఆపరేషన్ సమయం చాలా ఎక్కువైనప్పుడు రక్తంలోకి బ్యాక్టీరియా చేరి యూరో సెప్సిస్ వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ ఆపరేషన్ చేసే ముందే యూరిన్లో ఇన్ఫెక్షన్ ఉంటే దానికి తగిన పరీక్షలు చేసి యాంటీబయోటిక్స్ వాడాల్సి ఉంటుంది. చిన్న, చిన్న సమస్యలను అధిగమించి లేజర్‌తో కిడ్నీ స్టోన్స్ కి సర్జరీ చేస్తే పేషంట్లను కిడ్నీలో రాళ్ల నుంచి పూర్తిగా విముక్తులను చేయవచ్చు. త్వరగా కోలుకుని వారి వారి పనులను నిరభ్యంతరంగా చేసుకొనవచ్చు. భవిష్యత్తులో రోబోట్ సాయంతో కూడా ఈ లేజర్ సర్జరీలు చేయడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. అప్పుడు మరింత కచ్చితత్వంతో ఏచిన్న పొరపాటు లేకుండా కిడ్నీలో స్టోన్స్ కి లేజర్ ఆపరేషన్లు చేయవచ్చు. కిడ్నీలో రాళ్లకు లేజర్ చికిత్స (RIRS) ఇప్పుడు అనంతపురంలో అందుబాటులో ఉంది.



తక్కువ ఖర్చు.. మేలైన వైద్యానికి కేరాఫ్..

అక్బర్ కంటి ఆసుపత్రి

సేవా మార్గమే లక్ష్యం.. వయసు మీరినా చెరగని సంకల్పం..

ఆదర్శప్రాయుడు డాక్టర్ బోనాల అక్బర్



ప్రజాశక్తి-అనంతపురం

చిన్ననాటి నుంచి అనేక కష్టాలు చవి చూశారు. కడుపు నింపుకోవడం నుంచి ఆదరణ లేని పరిస్థితులు, పేదరికాన్ని అతి దగ్గర నుంచి చూశారు. ఎన్నో కష్టాలు, ఒడిదుడుకులను చూసిన ఆయనలో కసి పెరిగింది. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సంకల్పించాడు. అందు కోసం చిన్ననాటి నాటి నుంచే తపించాడు. మొక్కవోని దీక్షతో అభివృద్ధి వైపు పయనం సాగించి, అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. ఆప్యాయత, ఆదరణ, మమకారం, సాయం కోసం చాచిన చేయికి తనవంతు సాయం అందించటం ఆయన ప్రత్యేకత. అందరివాడిగా మారి అందరి చేత శభాష్ అనిపించుకుంటున్న ఆయనెవరో కాదు అనంతపురానికి చెందిన ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ బోనాల అక్బర్ సాహెబ్. సమాజంలో అత్యంత గౌరవ ప్రదమైన వైద్యవృత్తిలో విజయం సాధించడంతో పాటు తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆయన ప్రస్థానం, వైద్యరంగంలో అందిస్తున్న సేవల గురించి ఆయన మాటల్లోనే..

అక్బర్ సాహెబ్ అతితక్కువ ఖర్చుతో మేలైన వైద్యాన్ని ప్రజలకు అందించే సంకల్పంతో ముందుకెళ్తున్నారు. వందలాది యువ వైద్యులకు వైద్యరంగంలో శిక్షణ ఇవ్వడమే గాక తోటి వైద్యులకు ప్రేరణ కలిగించే మార్గదర్శిగా నిలిచారు. 8 పదుల వయసులోనూ యువకుడిలా ఉత్సాహంతో అన్నిరంగాల్లో దూసుకుపోతున్నారు. తనకల్లు మండలం గందోడవారిపల్లిలో జన్మించిన డాక్టర్ అక్బర్ విద్యార్థి దశలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. రాజమండ్రి, కడప, నాగార్జునసాగర్ తదితర ప్రాంతాలతో పాటు విదేశాల్లో పనిచేశారు. ఆరేళ్ల సౌదీలో ప్రభుత్వ ఉద్యోగం చేశారు. ఏడేళ్ల పాటు నాగార్జున సాగర్‌లోని కమలా నెహ్రూ వైద్యశాలలో సూపరింటెండెంట్‌గా సేవలు అందించారు. సొంత జిల్లాలో ప్రజాసేవే లక్ష్యంగా ఆసుపత్రి నెలకొల్పారు. నాటి నుంచి నేటి వరకూ 850 క్యాంపుల ద్వారా సుమారు లక్ష మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు చేశారు. ప్రతి శని, ఆదివారం జిల్లా కేంద్రంలో ఉచిత క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఊపిరి ఉన్నంత వరకు సేవ చేయడంలోనే తనకు ఆత్మసంతృప్తి ఉందంటారు. కటిక పేదరికంలో పుట్టిన ఆయన కసితో పట్టుదలగా చదివి గమ్యం చేరాడు. పదిమందికి సేవచేసే వైద్య వృత్తిలో స్థిరపడ్డాడు. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా లక్ష మందికి కంటి శస్త్రచికిత్సలు చేశారు. సుమారుగా 700 మంది అంధులకు చూపును ప్రసాదించాడు. అయనకు జిల్లాలోనే కాదు దేశం, రాష్ట్రంస్థాయిలో గుర్తింపు ఉంది. ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఎన్నో సత్కారాలు అందజేసింది.

అక్బర్ ప్రస్థానం..

డాక్టర్ బి.అక్బర్‌సాహెబ్ 4-3-1939లో అనంతపురం జిల్లా గందోడివారిపల్లి గ్రామంలో జన్మించారు. కదిరి తాలూకాలో ప్రాథమిక విద్యను, అనంతపురంలో ఉన్నత విద్యను, గుంటూరులో వైద్యవిద్యను పూర్తి చేశారు. కంటి శస్త్రచికిత్స విద్యను హైదరబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆసుపత్రిలో ప్రముఖ కంటి వైద్యులు, పద్మభూషన్ ప్రొఫెసర్ శివారెడ్డి వద్ద అభ్యసించారు. ఈయన 45 ఏళ్ల పాటు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యులుగా పనిచేశారు. నాగార్జునసాగర్ కమలానెహ్రూ ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా ఏడేళ్ల పని చేసి, విరమణ చేశారు. విదేశాల్లో సైతం ఐదేళ్లపాటు వైద్యసేవలు అందించారు. ప్రభుత్వ ఉద్యోగ విరమణ తర్వాత అనతపురం జిల్లా కేంద్రంలో 25 సంవత్సరాల క్రితం కంటి చికిత్స నిమిత్తం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని స్థాపించారు. ఈ ఆసుపత్రిని అప్పటి ముఖ్యమంత్రి భవనం వెంకట్రామిరెడ్డి, లేజర్ సెంటర్‌ను మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని గ్లోబల్ లాసిక్ సెంటర్‌ను పనబాకలక్ష్మి, గ్లోబల్ కంటి ఆసుపత్రిని పురంధేశ్వరి ప్రారంభించారు. అంతర్జాతీయ రోటరీ సంస్థలో పోలియో, టిబి, అంధత్వ నివారణ, నిరక్షరాస్యత నిర్మూలనకు 40 సంవత్సరాలుగా సేవలు అందించారు. ఈ సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ రోటరీ సంస్థ అత్యున్నత అవార్డు 'సర్వీస్ అబౌవ్‌సెల్ఫ్'ను ప్రదానం చేసింది. అంతేకాగ అనేక సంస్థల నుంచి గుర్తింపు లభించింది. అంధత్వ నివారణలో భాగంగా అనంతపురంలో కంటి బ్యాంకును స్థాపించారు. దాదాపు 300 మంది చనిపోయిన వారి నుంచి 600 కార్నియాలను సేకరించి, అంధులైన వారికి అమర్చుటకు వీటిని హైదరాబాద్‌లోని ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి, డాక్టర్ అక్బర్ కంటి ఆసుపత్రికి పంపారు. ఆయన సామాజిక సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన్ను మక్కా, మదీనాకు పంపి అక్కడ కంటి జబ్బు ఉన్న యాత్రీకులకు తగిన సలహాలు, సూచనలు ఇప్పించారు. ఈయన అనేక సంస్థల్లో జీవిత కాల సభ్యత్వం కలిగి ఉన్నారు. అనేక కళాశాలల ప్రణాళిక, అభివృద్ధి మండళ్లకు సలహాదారులుగా ఉన్నారు. రోటరీ ఇంగ్లీషు మీడియం ఆర్ట్స్ కాలేజీ మెన్స్ సలహాదారులుగా, స్కూల్ ప్రెసిడెంట్‌గా, ఓపెన్ ఎయిర్ జైల్ సలహాదారులుగా ఉన్నారు. స్వయంగా రక్తదానం చేయుట, కళ్లు దానం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికి 200 మంది మరణించిన అనంతరం వారి కళ్లను సేకరించారు. సంపాదన ధ్యేయం కాదని, సేవమార్గమే జీవితానికి గుర్తింపునిస్తుందని భావించి ముందుకు ఉసాగుతున్న అక్బర్‌సాహెబ్ లాంటి వైద్యులు మరింత కాలం తన సేవలను అందించాలని కోరుకుందాం.

డాక్టర్ బోనాల అక్బర్‌ను సన్మానిస్తున్న సినీ ప్రముఖులు తదితరులు

వంధ్యత్వం- సవాళ్లు

డాక్టర్ బి. సింధూర

భారతదేశంలో వంధ్యత్వం ఒక ముఖ్యమైన సమస్య, ఇది దేశవ్యాప్తంగా మిలియన్ల జంటలను ప్రభావితం చేస్తుంది. భారతదేశంలో వంధ్యత్వానికి సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, ఆరోగ్య సంబంధిత అంశాలతో సహా అనేక కారణాలు ఉన్నాయి. భారతదేశంలో వంధ్యత్వానికి సంబంధించిన కొన్ని ముఖ్య అంశాలు...

1. ప్రాబల్యం : భారతదేశంలో వంధ్యత్వ రేట్లు సంవత్సరాలుగా పెరుగుతున్నాయి. పునరుత్పత్తి వయస్సులో (15-49 సంవత్సరాలు) వివాహిత జంటలలో 10-15 శాతం మంది సంతానోత్పత్తి సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారని అంచనా.

2. సామాజిక, సాంస్కృతిక కారకాలు : భారతదేశంలో పిల్లలను కనడం, ముఖ్యంగా కుమారులు, ఇది సామాజిక నిరీక్షణగా, కుటుంబ జీవితంలో ముఖ్యమైన భాగంగా పరిగణించబడుతుంది. గర్భం దాల్చడం, బిడ్డ పుట్టడం అనే ఒత్తిడి వంధ్యత్వంతో వ్యవహరించే జంటలకు ఒత్తిడి, మానసిక భారానికి దారితీస్తుంది.

3. ఆలస్యమైన వివాహాలు, సంతానం : మారుతున్న సామాజిక నిబంధనలు, పట్టణీకరణ, పెరిగిన విద్యా, వృత్తి అవకాశాల ఫలితంగా అనేక జంటలు వివాహం, సంతానానికి ఆలస్యం అవుతున్నాయి. వయస్సు తగ్గిన సంతానోత్పత్తితో అది ముడిపడి ఉంటుంది. ఇది పేరెంట్ హుడ్ వంధ్యత్వ సమస్యలకు దోహదం చేస్తుంది.

4. పునరుత్పత్తి ఆరోగ్య అవగాహన: పురోగతి ఉన్నప్పటికీ, దేశంలోని చాలా ప్రాంతాల్లో సంతానలేమితో సహ పునరుత్పత్తి ఆరోగ్యం గురించి ఇప్పటికీ అవగాహన లేదు. ఇది ఆలస్యంగా రోగ నిర్ధారణ, చికిత్సకు దారితీస్తుంది, కారణం జంటలు ముందుగానే వైద్యసాయం పొందకపోవచ్చు.

5. ఆరోగ్య సంరక్షణకు ప్రాప్యత : నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలకు పరిమిత ప్రాప్యత, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, వంధ్యత్వ చికిత్సలు కోరుకునే జంటలకు సవాళ్లను కలిగిస్తుంది. వంధ్యత్వ చికిత్స ఖరీదైనది, చాలా జంటలకు సులభంగా అందుబాటులో ఉండవు.

6. మగ కారకాల వంధ్యత్వం: మగ, ఆడ కారకాలు రెండూ వంధ్యత్వానికి దోహదపడుతుండగా, మగ కారకాల వంధ్యత్వం భారతదేశంలో గణనీయమైన ఆందోళన కలిగిస్తోంది. పేలవమైన స్పెర్మ్ నాణ్యత, తక్కువ స్పెర్మ్ కౌంట్, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు వంటి అంశాలు పురుషుల సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తాయి.

7. పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్: పునరుత్పత్తి వయస్సు గల మహిళల్లో పిసిఓఎస్ అనేది ఒక సాధారణ ఎండోక్రైన్ రుగ్మత. ఇది స్త్రీ వంధ్యత్వానికి ప్రధాన కారణం. భారతదేశంలో పిసిఓఎస్ యొక్క ప్రాబల్యం సాపేక్షంగా ఎక్కువగా ఉంది.ఇది సక్రమంగా అండోత్సర్గము కలిగించడం లేదా అండోత్సర్గాన్ని పూర్తిగా నిరోధించడం ద్వారా సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుంది.

8. అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీస్ : ఇటీవలి సంవత్సరాలలో, భారతదేశంలో ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ వాడకం పెరిగింది. అయితే ఈ చికిత్సల లభ్యత మరియు ప్రాప్యత దేశంలోని వివిధ ప్రాంతాలలో మారుతూ ఉంటుంది. ఇది అనేక జంటలకు ఖర్చు పరిమితం చేసే అంశం.

భారతదేశంలో సంతానలేమి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వంధ్యత్వంతో పోరాడుతున్న జంటలకు మెరుగైన మద్దతు, చికిత్స ఎంపికలను అందించడానికి ప్రభుత్వ కార్యక్రమాలు, అవగాహన ప్రచారాలు, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలలో మెరుగుదలలు అమలు చేయబడుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ, అవగాహన పెంచడం, కళంకం తగ్గించడం, అందరికీ అందుబాటులో ఉండే వంధ్యత్వానికి సంబంధించిన చికిత్సల విషయంలో ఇంకా పురోగతి సాధించాల్సి ఉంది.

డాక్టర్ బి. సింధూర
ఎంబిబిఎస్, ఎంఎస్, ఒబిజి
ఎవిఎన్ఐ వంధత్వ కేంద్రం,
కెపిహెచ్‌బి, హైదరాబాదు
సెల్ నెంబర్ : 7396888060

+91 - 9594943636, 9852445244

అన్ని రకములైన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు

SUNRAY HOSPITAL
(A Unit of SVR Neuro & Nephro Care)

మా ప్రత్యేకతలు
- 24/7 అత్యవసర సేవలు & క్రిటికల్ కేర్
- సి.టి. స్కాన్ • అల్ట్రాసౌండ్ • ఎక్స్-రే
- అడ్వాన్స్‌డ్ ఐ.సి.యు & లామినార్ థియేటర్లు
- 24/7 డయాలసిస్ సర్వీస్

డో.నెం. 4-1-879, నడిమెంక - జంక్షన్ బళ్ళారి రోడ్, అనంతపురం - 515001.
08554-282256

24/7 SERVICE

న్యూరోసర్జరీ | నెఫ్రాలజీ | జనరల్ మెడిసన్ | క్రిటికల్ కేర్
ఓ.ఎమ్.ఎఫ్.ఎస్. | ఈ.ఎన్.టీ | జనరల్ సర్జరీ | యూరాలజీ | ఆర్తోపెడిక్స్ | రేడియాలజీ

24/7 అంబులెన్స్ సౌకర్యం కలదు.

పావని హాస్పిటల్

Lab, Pharmacy & Ambulance 24 HOURS EMERGENCY Service Available

12-3-195, 5వ క్రాస్, సాయినగర్, అనంతపురము-515 001. ఫోన్ : 08554-245333, 246333, 9000121420

స్పెషాలిటీస్ :
- జనరల్ మెడిసిన్
- జనరల్ సర్జరీ
- ఆర్తోపెడిక్ & జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జరీ
- అబ్‌స్ట్రాటిక్ & గైనకాలజి
- పల్మనాలజి
- అనెస్తీషియా క్రిటికల్ కేర్
- ఇ.ఎన్.టి.

సూపర్ స్పెషాలిటీస్ :
- కార్డియాలజీ
- లాప్రొస్కోపిక్ సర్జరీ
- యూరాలజి
- న్యూరాలజి
- న్యూరో సర్జరీ
- పీడియాట్రిక్ సర్జరీ
- ప్లాస్టిక్ సర్జరీ
- ఓరో మ్యాక్సిలో ఫేషియల్ సర్జరీ

పురుగుల మందు, సూపర్ వాస్మల్ త్రాగిన కేసులకు, పాము కాటు మరియు తేలు కాటుకు ప్రత్యేక చికిత్స కలదు.

ఎన్.టి.ఆర్. వైద్యసేవ | ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్

అనంతలో అత్యాధునిక ఫ్యాకో, లేజర్ మరియు లాసిక్ సెంటర్...

Dr. Akbar SUPER SPECIALITY EYE HOSPITALS

డా॥ అక్బర్ సూపర్ స్పెషాలిటి కంటి ఆసుపత్రి

సాయినగర్, 6వ క్రాస్, అనంతపురము. ఫోన్ : 08554-235009

FACILITIES
1. Catalys Robotic Femto Laser Cataract Surgery (J&J)
2. MICS / PHACO System Signature Pro (J&J) & Alcon Centureion (USA) (Micro Incision Cataract Surgery)
3. Femto Lasik Laser Treatment (100% Blade free) (SCHWIND AMARIS, Germany)
4. Zeiss Lumera - I & Leica - M822 Operating Microscopes (Germany)
5. All Glaucoma Services, All Vitreo Retinal Services
6. Squint Surgery & Neuro Ophthalmology
7. Corneal Transplantation
8. Oculoplasty Services
9. Diode Green Laser for Diabetic Retinopathy
10. A-SCAN, B-SCAN, FFA, OCT (Topcon), Topography & Pachymetry, Visual Fields (ZEISS HVF)
11. C3R (Corneal Collagen Cross Linking for Keratoconus Treatment)
12. Eye Bank.
13. PARA Medical College for DOA and DOPT
14. Laminar floor And hepafilters Operating Theatre

18 సం॥ల నుండి 40 సం॥ల లోపు వారికి (100% Blade Free) కళ్ళజోడు లేకుండా లాసిక్ లేజర్ ట్రీట్‌మెంట్ కలదు.

వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు EHS కార్డు ద్వారా నగదు రహిత వైద్య సదుపాయం కలదు.
హెల్త్ కార్డు గల జర్నలిస్టులకు (WJHS), ఎలక్ట్రానిక్ మీడియా వారికి నగదు (Cash Less) లేకుండా సదుపాయం.

పోలీస్ (ఆరోగ్య భద్రత) ఉద్యోగస్తులకు నగదు రహిత (Cash Less) ఆపరేషన్స్ చేయబడును.

అన్ని రకాల ప్రైవేట్ ఇన్సూరెన్స్ కార్డులు కలవారికి నగదు రహిత (Cash Less) సౌకర్యం కలదు.

APSPDCL, AP TRANSCO, JNTU గుర్తింపు పొందినది.

డాక్టర్స్ "డే" శుభాకాంక్షలు

డా॥ నాజియా అఫ్రోజ్, MBBS., DO, కన్సల్టెంట్ ఫ్యాకో సర్జన్
డా॥ మురళీమోహన్, MS, DNB, FRVS, FICO (Germany), విట్రియో రెటీనా సర్జన్
డా॥ ఏక్తా అగర్వాల్, MBBS., MS, ఆక్యులోప్లాస్టి సర్జన్
డా॥ తంకీన్ సాజియా, IOL Consultant, ఫ్యాకో సర్జన్
డా॥ ఓ. రాణీ ఐశ్వర్య, MBBS., DNB, కార్నియా స్పెషలిస్ట్
డా॥ పి. మిధునరెడ్డి, MBBS., DNB, FMRF & Glaucoma Surgeon, ఫ్యాకో సర్జన్

గత 26 సం॥రాలుగా అనంతపురము జిల్లాలో ప్రజలకు కంటి వైద్యంలో విశిష్ట సేవలు అందిస్తున్న

డా॥ అక్బర్ కంటి ఆసుపత్రి
ఇప్పుడు NABH Accrediation తో
సూపర్ స్పెషాలిటి
సేవలతో మీ ముందుకు

వాసుకి
సంతాన సాఫల్య కేంద్రం

VASUKI IVF & FERTILITY CENTER
Parenthood Made Possible

సంతానం లేని దంపతులకు శుభవార్త!
పిల్లల్లేని దంపతులు చింతించాల్సిన పనిలేదు!
సంతాన సాఫల్య వైద్య విధానంలో వచ్చిన ఆధునిక పరికరాలతో
ఫర్టిలిటీ సెంటర్
ఇప్పుడు మన హిందూపురంలో ప్రారంభం

- వివాహమైన సంవత్సర కాలం వరకు సంతానం లేని వారికి నిర్ధారణ-చికిత్స
- దీర్ఘకాలంగా సంతానం పొందనివారికి నిర్ధారణ-చికిత్స
- తరచుగా గర్భస్రావం అయ్యేవారికి నిర్ధారణ-చికిత్స
- పురుషులలో వీర్య కణాల లోపం ఉన్నవారికి నిర్ధారణ-చికిత్స
- ట్యూబ్స్ మూసుకుపోయినవారికి నిర్ధారణ-చికిత్స
- కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొని మరల గర్భం కొరకు పయత్నించువారికి నిర్ధారణ-చికిత్స
- స్త్రీలలో గర్భాశయం, అండాశయం, అండవాహికలలో లోపాల నిర్ధారణ-చికిత్స
- పురుషుల్లో సంతానప్రాప్తి లోపాలు, వివిధ సమస్యల నిర్ధారణ-చికిత్స

IUI | IVF | ICSI | LAPAROSCOPY | HYSTEROSCOPY

డా. నందిత అట్లూరు
MBBS, DGO-FRM-FAMS
Infertility Specialist, Laparoscopic Surgeon
Diploma in Advanced Reproductive Medicine(Germany)

+911 70963 84296, 08556-357585 |
info.vasukifertility@gmail.com
1st Floor, D.No. 4-5-680/6-14F, Chaithanya Ngar
HINDUPUR - 515 201.

వైద్య పితామహుడు

బిసి.రాయ్

వైద్య వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు.. పేదల వైద్యానికి నిలువెత్తు నిదర్శం బిసి.రాయ్. వైద్యుడి పేరు వింటే ఆయనే గుర్తుకు వస్తారు. ఆయన్ను స్మరించుకుంటూ ప్రతి ఏడాది జులై 1వ తేదీన వైద్య దినోత్సవాన్ని నిర్వహిస్తుంటారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన్ను స్మరించుకుంటూ ప్రజాశక్తి అందిస్తున్న ప్రత్యేక కథనం...

2

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

డాక్టర్స్ డే ప్రత్యేక అనుబంధం
అనంతపురం & శ్రీ సత్యసాయి జిల్లా

8 పేజీలు 01.07.2024

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

PRASANTHI MULTI SPECIALITY HOSPITALS
Behind Hond Show Room, Hindupuram-515201, Anantapur Dist (A.P.)
24 Hours Emergency Services, Ph: 08556-223230.

మా ప్రత్యేకతలు: ల్యాప్రోస్కోపిక్ మరియు ఎండోస్కోపి చేయబడును, గ్యాస్ట్రో ఎంటరాలజీ: గ్యాస్ట్రబుల్, తేపులు, వాంతులు, కడుపులో గడ్డలు, కడుపునొప్పి, ప్రేగు, లివర్, ఆల్కహాల్, ఫాంక్రియాజ్ సంబంధితత వ్యాధులు, మలబద్ధకము, విరేచనాలు.

జనరల్ సర్జరీ: జ్వరము, థైరాయిడ్, రొమ్ముగడ్డలు, డయాబెటిక్ ఫట్ (ఫూట్), అల్సర్, హెర్నియా, హైడ్రోసిల్, ఫిజర్స్, ఫిస్టులా, మొలలు వారికోస్ వేన్స్ సున్తీ ఆపరేషన్, కాలిన గాయాలు, కేన్సర్‌గడ్డలు మరియు అన్నిరకాల గడ్డలకు చికిత్స చేయబడును. గాయాలకు కుట్లు లేకుండా గమ్ముద్వారా అతికించడం.

ల్యాప్రోస్కోపిక్ ద్వారా: (కుట్లు పడకుండా) డయాగ్నస్టిక్ ల్యాప్రోస్కోపిక్, అపెండిక్టమి, కొలెక్టమీ, (24 గంటల ఆపరేషన్, పిత్తాశయంలోరాళ్లు తీయడం, ఫ్యామిలీ ప్లానింగ్) హెర్నియా, హిస్టరెక్టమీ మొదలగు శస్త్రచికిత్స సేవలు లభించును. సాధారణ కాన్పులు సిజేరియన్, హిస్టరెక్టమీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ ప్రేగులో గర్భం నిలవడం ఆపరేషను, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ, ఓవరియాన్, పెయిన్‌లెస్ లేబర్.

Dr. M.Chandana Deepthi
M.B.B.S., DGO, DNB
SVMC (Tirupathi)
Ex. Resident (Baptist-Bangalore)

Dr.Sowdin Reddy
M.B.B.S., M.S., Surgeon
Surgical Gastro (Fellowship)
SVIMS, Tirupathi.

BALAJI NURSING HOME
the Children's Hospital
Bangalore Road, Hindupur

FACILITIES AVAILABLE:
- Nicu
- Phototherapy
- Vaccination
- Nebulization
- Developmental Counselling
- Emergency Paedisirics & Neonates Services
- Brest Feeding Counselling
- Deliveries
- Family Planning
- Intertillity Care
- Postmenopausal Counselling

Dr.B.V. PRASAD
M.B.B.S., M.D., DCH
Children's Specialist

Dr.Smt SREEVANI
M.B.B.S., FAGE
Observation & Gynaecologist

SAI KRISHNA NETHRALAYA
SAI KRISHNA NETHRALAYA
Super Speciality Eye Care Centre
RPGT ROAD, HINDUPUR - 515 201 (AP)
E-mail:dr.jinka9909@gmail.com
Mob: 8886467272, Ph:08556-224686

FACILITIES AVAIIABLE
1.Cornea 2.Retina 3.oculoplasty 4.cataract
5.ROP Screening 6.Pediatric Ophthalmolagy

- CATARACT CLINIC
  MICS/Phaco emulsification
  cataract surgey No stitch/No bandage/NO injection
  Monofocal/Toric/Multifocal.
  SICS (Sutureless Incisional Cataract Surgey)
- Squint and Oculoplasty
- Vitreo Retinal Services
  1.OCT
  2.Avastin Injection
  3.Green lasers
  4.Vitreo Retinal procedures
- Glaucoma Clinic
  Medical and Surgical Procedures

AUTO REF METER | VISUAL FIELDS | ZEISS MICROSCOPE | B SCAN

PaedIatric Opthalmic
Clanic Refractive Procedure
1.Lasik laser
2.Femtosecond lasik
3.Smile
ICL
C3R
- Opticals
- Low visual aids
- Contact Lenses
- Community Services

ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్

- PENSIONERS
- STATE GOVT EMPLOYEES WORKING JOURNALISTS
- REEMBURSEMENT FOR STAE GOVT EMPLOYEES
- YSR AROGYASRI

Dr.Krishna Mohan
M.B.B.S., D.O.M.S.,
Employees Health Schece

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

AGASTYA CHEST HOSPITAL — HEALTHY LUNGS | HEALTHY LIFE

శ్రీ అగస్త్య ఊపిరితిత్తుల హాస్పిటల్
డోర్ నెం.17-4-26, ఆర్.పి.జి.టి. రోడ్డు, ఓం డయాగ్నస్టిక్ సెంటర్, హిందూపురం, సెల్: 9515628082.

మా ప్రత్యేకతలు:
- దగ్గు, గళ్ళు
- ఆస్తమ (ఉబ్బసం) ఆయాసం, అలర్జీ
- ఛాతినొప్పి, దగ్గినప్పుడు రక్తం పడుట
- టి.బి. సిఓపిడి, జ్వరం
- పిల్లికూతలు
- ఇసోనఫిలియా
- కరోనా (COVID) నిమ్ము
- ఊపిరితిత్తులలో
- నిమ్ము, నీరు, చీము చేరుట
- నిద్రలో గురక సమస్యలు
- పొగ త్రాగుట వలన వచ్చు సమస్యలు
- ఇంటర్టీసియల్ సమస్యలు (I.L.D.)
- స్లీప్ డిజార్డర్స్
- శ్వాస రుగ్మతలు

పిఎఫ్‌టి, ఈసిజి సదుపాయం కలదు.

త్వరలో బ్రాన్‌కోస్కోపి సదుపాయం

డా॥ వి.తేజ స్వరూప్
M.B.B.S., M.D.,
ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు
Ex. Senior Resident
Siddhartha Government
Hospital, Vijayawada (SMC)

డా॥ అబ్బూరి స్రవంతి
B.D.S , MDS ORAL &
MAXILLOFACIAL SURGERY

ముందు జాగ్రత్తలతో 'గుండె' పదిలం



డాక్టర్ నరేంద్ర కుమార్ జక్కా.. ప్రముఖ జనరల్ ఫిజిషియన్, కార్డియాలజిస్ట్

ప్రజాశక్తి-హిందూపురం

గుండెపోటు వస్తే క్షణాల్లో ప్రాణాలు పోతాయి. అందుకే గుండెను ముందు నుంచి ఆరోగ్యంగా కాపాడుకోవాలి. గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే ఈ రొటీన్లో కొన్నింటిని అమలు చేయడం చాలా ముఖ్యం అని ప్రముఖ జనరల్ ఫిజిషియన్, కార్డియాలజిస్ట్ డాక్టర్ నరేంద్ర కుమార్ జక్కా వివరించారు.

గుండె సమస్యలు పెరిగిపోతున్నాయి : ఇటీవల కాలంలో మామూలు జనాల నుంచి సెలబ్రిటీల వరకూ గుండె సమస్యలు పెరిగిపోయాయి. కచ్చితంగా ముందు నుంచి అవగాహన ఏర్పరుచుకుని గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

మహిళల్లో అధికం : మహిళల్లో రోజురోజుకీ గుండె సమస్యలు పెరుగుతున్నాయి. ఒత్తిడితో పాటు మధుమేహం, హై బీపీ, హై కొలెస్ట్రాల్, ధూమపానం గుండెపోటు రావడానికి కారణాలు. ఇవే కాకుండా జన్యుపరమైన కారణాల వల్ల కూడా ఈ సమస్య వస్తుంది.

ఫిటెనెస్ ముఖ్యం.. కానీ : గుండె సమస్యలు రాకుండా మంచి లైఫ్ స్టైల్ పాటించడం వల్ల గుండెజబ్బుల ముప్పు తప్పించుకోవచ్చు. అలాగే ఒత్తిడి, డిప్రెషన్ను దూరం చేసుకోవాలి. సరిపడా నిద్ర ఉండాలి. చాలా మంది రాత్రి 2 గంటలు మాత్రమే పడుకుంటారు. ఉదయం 6 గంటలకు ముందే జాగింగ్ వెళ్తారు. జిమ్కి వెళ్లే ముందు 7 నుంచి 8 గంటల నిద్ర తప్పనిసరి. కేవలం రెండు, మూడు గంటల నిద్ర సరిపోదు. జిమ్కు వెళ్లడం అలవాటు చేసుకోవాలి. ఎక్కువగా వర్కౌట్ చేయడం కూడా మీ హెల్త్కు మంచిది కాదు.

గుండె సమస్యలు వస్తే : ఎవరికైనా గుండెపోటు వస్తే యాంజియోగ్రఫీ, యాంజియోప్లాస్టీ చేయించుకోవాలి. మంచి సౌకర్యాలు ఉన్న ఆసుపత్రికి వెళ్లాలి. బరువు, రక్తంలో షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్.. గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించుకోవడానికి ముందు నుంచే బరువుని కంట్రోల్ చేసుకోవాలి. ఇండియాలో చాలా మందికి తమకి డయాబెటిస్ ఉందని కూడా తెలియదు. వారి కొలెస్ట్రాల్ లెవల్స్ సాధారణం కంటే ఎక్కువగా ఉందని వారికి తెలియదు. అందువల్ల ముందు నుంచి జాగ్రత్తగా ఉండాలి.

గుండె వైఫల్యం అంటే ఏమిటి ?

గుండె వైఫల్యం అనేది శరీర అవసరాలకు అనుగుణంగా గుండె తగినంత రక్తాన్ని పంప్ చేయలేని ఒక స్థితి. గుండె సంబంధిత సమస్యలు లేదా వ్యాధులను కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ అని కూడా అంటారు. దీనికి తక్షణ వైద్య సాయం అవసరం. గుండె వైఫల్యానికి చికిత్స చేయకుండా వదిలేస్తే, అది ప్రాణాపాయం, ప్రాణాంతకం కావచ్చు. ఈ అవయవం రక్తాన్ని పంప్ చేస్తుంది. అందువల్ల గుండె మానవులకు ఒక ముఖ్యమైన అవయవం. రక్తం ఆక్సిజన్, ఇతర పోషకాలను శరీరం లోపలి ఇతర భాగాలకు తీసుకెళ్తుంది. దీంతో రక్త ప్రసరణ, గుండె సంబంధిత వ్యాధుల ప్రక్రియలో కూడా రక్తం కీలక పాత్ర పోషిస్తుంది. గుండె సరైన స్థాయిలో రక్తాన్ని పంప్ చేయకపోతే, అది వివిధ వ్యాధులకు దారి తీసే అవకాశం ఉంది. ఎప్పుడైతే రక్తం ఊపిరితిత్తులు, మెదడు వంటి ఇతర భాగాలకు చేరుకోలేదో, అది శ్వాస ఆడకపోవడం, అలసట, తీవ్రమైన చెమట వంటి అనేక సమస్యలకు దారి తీస్తుంది. గుండె జబ్బులు జీవితం నాణ్యతను ప్రభావితం చేస్తాయి. గుండె నుంచి శరీరంలోని ఇతర భాగాలకు, శరీరం నుంచి తిరిగి గుండెకు రక్త ప్రసరణ క్రమంగా జరుగుతూ ఉంటుంది. రక్తం.. రక్తనాళాలు అని పిలువబడే చిన్న గొట్టాల గుండా వెళ్తుంది. రక్తనాళాల్లో ఏదైనా అడ్డంకి ఏర్పడితే, అది గుండెలో అడ్డుపడటం, గుండె వైఫల్యానికి కారణమం అవుతుంది. అయినప్పటికీ శరీరం ఆ అడ్డంకిని దాట వేయడానికి, ఇతర భాగాలకు చేరుకోవడానికి కొన్ని రక్షణ విధానాలను అనుసరిస్తుంది. ఒక సుదీర్ఘ కాలం తర్వాత గుండె జబ్బు వైద్యపరమైన అత్యవసర పరిస్థితిగా మారుతుంది.

గుండె వైఫల్యం లక్షణాలు

గుండె వైఫల్యం దీర్ఘకాలికంగా లేదా తీవ్రంగా ఉండవచ్చు. లక్షణాలు అడ్డంకి తీవ్రత, అంతర్లీన వ్యాధిపై ఆధారపడి ఉంటాయి. గుండె జబ్బు లక్షణాలు కిందివిధంగా వివరించబడి ఉన్నాయి. వికారం, జీర్ణం కాకపోవడం, గుండె లోపల మంట లేదా కడుపు నొప్పి, గుండె తగినంత రక్తాన్ని కడుపు లోపలికి పంపకుండా ఉన్నప్పుడు, ఒక వ్యక్తి కడుపు నొప్పి, అతిసారం, వాంతులు, వికారం వంటి లక్షణాలను అనుభవించవచ్చు. కొన్నిసార్లు, గుండెలో మంట గుండెపోటును కూడా సూచిస్తుంది.

ఛాతిలో అసౌకర్యం : గుండెపోటు ఛాతిలో కొంచెం అసౌకర్యానికి కారణం కావచ్చు. సమయం గడిచేకొద్దీ, నొప్పి తీవ్రంగా పెరుగుతుంది. నొప్పి కొన్ని నిమిషాల పాటు కొనసాగుతుంది. తర్వాత మళ్లీ తిరిగి రావచ్చు. భుజానికి వ్యాపించే నొప్పి ద్వారా లక్షణాలు తెలుసుకోవచ్చు. గుండెపోటు సమయంలో నొప్పి గుండె నుంచి భుజాలకు వ్యాప్తి చెందుతుంది. మైకం లేదా తేలికైన భావన కలుగుతుంది. మైకం అనేది గుండె వైఫల్యంలో ఒక సాధారణ లక్షణం. ఒక వ్యక్తి కూడా తేలికగా భావించవచ్చు.

గొంతు లేదా దవడ నొప్పి : గుండెపోటు కారణం వల్ల గొంతు నొప్పి లేదా దవడ నొప్పి రావచ్చు. కానీ ఆ నొప్పి నేరుగా గుండెపోటుతో సంబంధం కలిగి ఉండదు. మీరు సులభంగా అలసిపోతారు. రక్తాన్ని పంప్ చేయడానికి గుండె చాలా ఒత్తిడికి గురైనప్పుడు ఒక వ్యక్తి సులభంగా అలసిపోయినట్లు అనిపించవచ్చు. ఒక వ్యక్తి సులభంగా అలసిపోయినట్లు భావించినప్పుడు, వారికి తక్షణ వైద్య సహాయం అవసరం కావచ్చు.

గురక పెట్టడం : గురక శబ్దాలు ఏదైనా ఆరోగ్య పరిస్థితిని సూచిస్తాయి. గురక శబ్దం కొన్ని ప్రత్యేకించిన ఆరోగ్య పరిస్థితులకు సంకేతం కావచ్చు.

చెమట పట్టడం : చెమటలు పట్టడం అనేది గుండెపోటు యొక్క ఒక సాధారణమైన లక్షణం. ఎప్పుడైతే ఒక వ్యక్తి గుండెపోటుకు గురవుతాడో,అప్పుడు అతనికి ఛాతీలో ఒత్తిడితో పాటు అధికమైన చెమట కూడా పడుతుంది.

వదలని దగ్గు : గుండె కండరాలు సరిగ్గా పనిచేయవు, ఊపిరితిత్తుల లోపల ఒక ద్రవం ఏర్పడుతుంది, ఇది దగ్గుకు కారణం అవుతుంది. ఈ పరిస్థితిని పల్మనరీ ఎడెమా అంటారు.

క్రమరహితమైన హృదయ స్పందన : గుండె విద్యుత్ సిగ్నల్, హృదయ స్పందన సమన్వయం కాకుండా ఉన్నప్పుడు క్రమరహితమైన హృదయ స్పందన లేదా అరిథ్మియా ఏర్పడుతుంది. ఈ లోపభూయిష్టమైన సిగ్నల్ కారణంగా గుండె వేగంగా లేదా నెమ్మదిగా కొట్టుకుంటుంది.

వ్యాయామం చేసే సామర్థ్యం తగ్గి ఉండటం : ఒక వ్యక్తికి గుండె సంబంధిత సమస్యలు ఉన్నప్పుడు, తన పూర్తి సామర్థ్యానికి వ్యాయామం చేసే శక్తిని కలిగి ఉండకపోవచ్చు. ఒకవేళ వారు తమ సామర్థ్యం కంటే ఎక్కువ కష్టపడిట్టయితే అది ప్రాణానికి అపాయం కావచ్చు. తక్కువ శ్వాస తీసుకోవడం ఎప్పుడైతే గుండె శరీరానికి అవసరమైన రక్తాన్ని పంప్ చేయదో, ఆ స్థితి తక్కువ శ్వాస తీసుకోవడానికి కారణం అవుతుంది.

అలుపు, అలసట : అలుపు, అలసట అనేవి గుండెపోటు సాధారణ లక్షణాలు.

హృదయ స్పందన రేటు పెరుగుదల : హృదయ స్పందన రేటు పెరగడం అనేది గుండెపోటు ఒక ఆందోళనకరమైన లక్షణం.

తరచూ అడిగే ప్రశ్నలు :

1. గుండె వైఫల్యం చెందడం మొదటి లక్షణం ఏమిటి?
- ఛాతీ నొప్పి, శ్వాస ఆడకపోవడం, అలసట, మూర్ఛ.
2. రక్త ప్రసరణ గుండె వైఫల్యం ప్రారంభ దశలు ఏమిటి?
- తీవ్రమైన చెమట, గుండెలో పదునైన నొప్పి, చేయి నొప్పి.
3. గుండె జబ్బు కనీసం మూడు ముందస్తు హెచ్చరిక సంకేతాలు ఏమిటి?
- కాళ్ళు, చేతుల్లో వాపు, శ్వాస ఆడకపోవడం, వేగవంతమైన హృదయ స్పందన.
4. నాకు గుండె ఆగిపోయినట్లయితే నేను ఎలా భావిస్తాను?
- ఒక వ్యక్తి గుండె ఆగిపోయినప్పుడు, వారికి తీవ్రమైన చెమట, శ్వాసలోపం, చేతి నుంచి వ్యాపించే నొప్పితో పాటు తీవ్రమైన ఛాతీ నొప్పి ఉండవచ్చు.

వైద్యవృత్తికే వన్నె తెచ్చిన బిసిరాయ్

సమాజంలో ఉన్న వృత్తులూ దేనికదే ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. వైద్య వృత్తి మాత్రం మిగతా వాటికి భిన్నంగా పవిత్రమైనదిగా చెప్పవచ్చు. ఎందుకంటే మరణపు చివరిటంచులదాకా వెళ్లిన వారి ప్రాణం నిలిపే శక్తి వైద్యునికే ఉంది. ఈ ప్రాణదాతల కోసం కేటాయించినదే 'డాక్టర్స్ డే'. మన సంప్రదాయాలు, సంస్కృతుల్లో భాగంగా పండగలు ఎలా నిర్వహించుకుంటున్నామో అలాగే ప్రత్యేక దినోత్సవాలను జరుపుకోవాల్సిన అవసరం ఉంది. వీటిద్వారా గత స్మృతులను గుర్తు చేసుకుని దినోత్సవాల ప్రాధాన్యతను భావితరాలకు స్ఫూర్తిగా అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. మానవసేవే పరమావధిగా సాగే వైద్యవృత్తిలో ఎంతగా సేవానిరతి కలిగి ఉంటే అంతటి గొప్ప వైద్యునిగా గుర్తింపు లభిస్తుంది. అలాంటి వారు చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచి కీర్తి పొందుతారు. అలాంటి వ్యక్తే డాక్టర్ బిధన్ చంద్రరాయ్ (బిసిరాయ్). మన దేశంలో వైద్య రంగానికి ఎనలేని సేవలందించారు. వైద్య రంగానికే వన్నె తెచ్చారు. ఆయన జన్మదినం, మరణించిన రోజు ఒకే తేదీ కావడం గమనార్హం. అదే జులై ఒకటి.. ఆయన సేవలకు గుర్తుగా ఆ రోజున డాక్టర్స్‌డే నిర్వహించుకుంటున్నాం.

ప్రజాశక్తి-హిందూపురం

ప్రతి ఏటా జులై ఒకటో తేదీన డాక్టర్స్ డే నిర్వహించుకుంటున్నాం. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరంతర సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది. అనుక్షణం ఆరోగ్యాన్ని, శారీరక, మానసిక స్థైర్యాన్ని అందించే డాక్టర్కు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. ఆ ప్రాణదాతలు పోసే ఊపిరితో గుండెల నిండుగా కృతజ్ఞతలు నింపుకుని పదేపదే గుర్తు చేస్తూ ఉండేందుకు వారి కోసం ప్రపంచమంతా ఒక రోజు కేటాయించింది. అదే ప్రపంచ డాక్టర్స్‌డే.

డాక్టర్స్‌డే చరిత్ర

జార్జియాలోని విండార్లో డాక్టర్ చార్లెస్ బి.తల్మండ్ గొప్ప వైద్యుడు. ఆయన రోగుల కోసం చేస్తున్న సేవను చూసి ఆయన భార్య బ్రౌన్‌తల్మండ్ ఆశ్చర్య పోయింది. డాక్టర్లు రోగుల కోసం తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి నిరంతరం వారు పడుతున్న తపన, చేస్తున్న సేవలకు గుర్తుగా వారి గౌరవార్థం సంవత్సరంలో ఒక రోజును కేటాయించింది. వారి సేవలను మననం చేసుకుంటూ కృతజ్ఞతగా శుభాకాంక్షలు చెప్పాలని భావించింది. విండార్లో 1933 మార్చి 30న తొలి డాక్టర్స్ డేను పాటించారు. ఆరోజున గ్రీటింగ్ కార్డులు పంపడం, అనువులు బాసిన డాక్టర్లకు పూలతో నివాళు లర్పించటం ద్వారా తొలి డాక్టర్స్ డే నిర్వహించారు. యుఎస్‌లో 1958 మార్చి 30న డాక్టర్స్‌డే పాటిస్తూ ప్రతినిధుల సభ తీర్మానించింది.

మార్చి 30వ తేదీని నేషనల్ డాక్టర్స్‌డేగా పాటించాల్సిందిగా 1990 అక్టోబర్ 30న జార్జిబుష్ చట్టం చేశారు. మన దేశంలో భారత దేశంలో ప్రతి ఏటా జులై 1న నేషనల్ డాక్టర్స్‌డే పాటిస్తున్నాం. ప్రముఖ డాక్టర్ బిధన్‌చంద్ర రాయ్ గౌరవార్థం ఈ రోజును నిర్ణయించారు. ఈయన 1882 జులై 1న బీహార్‌లోని పాట్నా జిల్లాలో ఉన్న బకీంపూర్‌లో జన్మించారు. తండ్రి పేరు ప్రకాష్ చంద్ర. బిసి రాయ్ 14వ ఏటే తన తల్లిని కోల్పోయారు. అవివాహితుడైన డాక్టర్ బిసి రాయ్ తన ఆస్తులతో పాట్నాలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు దానిని అంకితం చేశారు. 1909-11 మధ్య ఇంగ్లాండ్‌లో వైద్యవిద్య పూర్తిచేసుకుని 1911లో భారతదేశానికి వచ్చి కలకత్తాలోని మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. జాదవ్‌పూర్ టిబి హాస్పటల్. ఆర్‌జి. కార్ మెడికల్ కాలేజ్ , కమలా నెహ్రూ హాస్పటల్, విక్టోరియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పటల్ మొదలగు వైద్య, ఆరోగ్య సంబంధిత సంస్థలను నెలకొల్పి వాటిద్వారా అపారమైన సేవలం దించారు. 1926లో ప్రత్యేకంగా మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ పేరుతో వైద్యశాలను ఏర్పాటుచేసి మహిళల కోసం నర్సింగ్ శిక్షణా సంస్థను ఏర్పాటు చేశారు.

సంతానలేమి సమస్యలకు పరిష్కారం..!

డాక్టర్ నందిత అట్లూరు

ప్రజాశక్తి-హిందూపురం

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఇన్‌ఫెర్టిలిటీ సమస్యతో 10 నుంచి 15శాతం భార్యాభర్తలు బాధపడు తున్నారని వాసుకి సంతాన సాఫల్య కేంద్రం ఫెర్టిలిటీ ఆసుపత్రి ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ నందిత అట్లూరు తెలిపారు. ఈ సమస్య క్రమంగా పెరుగుతుండడం గమనిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ఒక కారణం ఆలస్యంగా వివాహం కావడం, అలాగే ఆడవారిలో పలు కారణాలు గర్భసంచిలో ఫెలోపియన్ ట్యూబ్ లో, అండాశయంలో సమస్య కావచ్చు అని వెల్లడించారు. మగవారిలో వీర్య కణాలు తగ్గడం కారణం కావచ్చు అన్నారు. సంతానం కోసం ఒక సంవత్సరం పాటు ప్రయత్నం చేసినా రానప్పుడు, ఆడవారి వయసు 30 సంవత్సరాలు పైబడినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వారికుండే సమస్య పరంగా, వయస్సు పరంగా, ట్రీట్మెంట్ పరంగా, వారికి పూర్తి న్యాయం చేయవచ్చుని తెలిపారు. ఐయుఐ, ఐవిఎఫ్, ఐసిఎస్ఐ, ఐఎంఐ తదితర చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. మెరుగైన ఫలితం కోసం త్వరగా డాక్టర్‌ను సంప్రదించడం మంచిదన్నారు.

ప్రజారోగ్యం.. ప్రాముఖ్యత

డాక్టర్ వెంకటరమణనాయక్ , జనరల్ ఫిజీషియన్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి

ప్రజాశక్తి-హిందూపురం

ఆరోగ్యమే మహాభాగ్యం అనేది నానుడి. మనిషి శారీరకంగా, మానసికంగా, సామాజికంగా, ఆర్థికంగా తను ఉన్న పరిసరాల్లో హాయిగా జీవించడాన్ని ఆరోగ్యం అంటారు. ఆరోగ్యం మనిషి ప్రాథమిక హక్కు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలి. ఆరోగ్యంగా ఉండేందుకు ప్రయత్నించాలి. మంచి ఆరోగ్య పరిసరాలను కల్పించుకోవాలి. ఆరోగ్యంగా ఉండమని ఇతరులకు సలహా ఇవ్వాలి. మనిషి తన జీవన పరిస్థితుల్లో శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, సామాజికంగా స్వల్పంగా మార్పును గమనిస్తే దానినే వ్యాధి లేక అనారోగ్యం అని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వెంకటరమణ నాయక్ పేర్కొంటున్నారు.

ఆరోగ్యవంతుని శారీరక లక్షణాలు..

